ఈనాడు కృష్ణా

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు



అమరావతిలో బీఆర్ఎస్ మెడిసిటీకి భూమిపూజ సందర్భంగా కళాకారిణులతో సీఎం చంద్రబాబు, బీఆర్ శెట్టి (వివరాలు ప్రధాన సంచికలో)



'రాష్ట్ర' వేడుక.. నిధులు లేక..

- ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలపై లోపించిన స్పష్టత
- మూడేళ్లవుతున్నా పైసా రాల్చని ప్రభుత్వం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ఈనాడు, అమరావతి

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రోత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించనున్నట్లు 2015లో ప్రభుత్వం ప్రకటించింది. దీనికి సంబంధించిన జీవోను సైతం జారీ చేసింది. ఇప్పటికి మూడేళ్లవుతున్నా అసలు రాష్ట్ర పండుగా.. సాధారణ దుర్గగుడి వేడుకా.. అనే విషయంలో స్పష్టత లోపించింది.

వ్యయం ప్రభుత్వమే భరించాలి

రాష్ట్ర వేడుక అంటే నిర్వహణ వ్యయం మొత్తం ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ శాఖలన్నీ వారి సొంత నిధులతో ఏర్పాట్లు చేయాలి. కానీ దసరాను రాష్ట్ర వేడుకగా ప్రకటించి మూడేళ్లయినా ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి దేవస్థానానికి రాలేదు. ఇతర ప్రభుత్వ శాఖలు సైతం.. వేడుకలకు ఏర్పాట్లు చేయడం లేదు. దీనిపై ప్రభుత్వం నుంచి చొరవ లేకపోవడంతో కేవలం రాష్ట్ర పండుగ అనేది కాగితాలకే పరిమితమైంది. గత రెండేళ్లు.. దసరా వేడుకల కోసం ఏటా రూ.5 కోట్లు చొప్పున (మిగతా 2వ పేజీలో)


కొల్లేరులో రాబందులు!

- చెరువుల లీజుల్లో బయటి బడాబాబులు
- మళ్లీ మొదటికి వచ్చిన కొల్లేరు వ్యవహారం
- నియంత్రించుకుంటే సరస్సుకు ముప్పు తప్పదు

కొల్లేరు వ్యవహారం మళ్లీ మొదటికొస్తోంది. చేపల సాగులో బడాబాబులు చేరుతున్నారు. గుడివాడ, విజయవాడ, ఏలూరు, భీమవరం, రాజమండ్రి ప్రాంతాల నుంచి బడాబాబులు కొల్లేరులోని ఆక్వా చెరువులను లీజుకు తీసుకుని సాగు చేస్తున్నారు. కైకలూరు, మండవల్లి మండలాలతోపాటు పశ్చిమ గోదావరి జిల్లాలోని అనేక మండలాల్లో ఈ వ్యవహారం యథేచ్ఛగా సాగుతోంది. ఫలితంగా రూ.వేలకోట్లతో చేసిన కొల్లేరు ఆపరేషన్ అపహాస్యం అవుతోంది. పర్యావరణ పరిరక్షణ గాలిలో దీపంగా మారనుంది. కొల్లేరులో బడాబాబుల వ్యవహారంపై పరిశీలనాత్మక కథనం..

కైకలూరు, న్యూస్‌టుడే

కొల్లేరు సరస్సు... కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలోని ఏడు మండలాల్లో సరస్సు విస్తరించి ఉంది. కొల్లేరు ఆపరేషన్ అనంతరం 2006లో ప్రభుత్వం సరస్సును ఐదో కాంటూరు పరిధిలో 77,138 ఎకరాల్లో అభయారణ్యంగా ప్రకటించింది. అప్పటి నుంచి ఐదో కాంటూరు లోపల ఎటువంటి అక్రమ చేపల సాగు చేపట్టకుండా అటవీశాఖ ఆధ్వర్యంలో పరిరక్షణ చర్యలు చేపట్టింది. అక్రమ చెరువుల నిర్మాణం, పక్షుల వేటలపై అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. మొక్కుబడిగా అయినా చెరువు గట్లను ధ్వంసం (మిగతా 2వ పేజీలో)



గుమ్మళపాడులో బయటి ప్రాంతాల నుంచి వచ్చిన వారు సాగు చేస్తున్న చేపల చెరువు

బడాబాబుల చొరబాటు..

కొల్లేరు ఆపరేషన్ అనంతరం ఈ ప్రాంత భూముల్లో ఇక్కడి పేదలే జీరో పాయింట్లు సాగు చేసుకుని ఆదాయం పొందుతున్నారు. తాజాగా ఈ ఏడాది వేలం పాటల్లో బయటి వ్యక్తులు చొరబడ్డారు. కైకలూరు మండలం గుమ్మళ్లపాడులో బాతులకట్టే చెరువు 50 ఎకరాలను రూ.16 లక్షలకు ఏలూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి, ఆదే గ్రామంలో మరో 100 ఎకరాల చెరువును మూడేళ్ల కౌలు కాలపరిమితికి రూ.10 లక్షలకు, కుర్రాళ్ల చెరువును చెందిన 60 ఎకరాల చెరువును రాజమండ్రికి చెందిన వ్యక్తి రూ.8 లక్షలకు, వడ్డీల సొసైటీ చెరువు 50 ఎకరాలను రాజమండ్రికి చెందిన మరో వ్యాపారి రూ.16 లక్షలకు, ఎస్సీల సొసైటీ 150 ఎకరాలు ఏలూరుకు చెందిన వ్యక్తి రూ.8 లక్షలకు లీజుకు తీసుకుని సాగు చేస్తున్నారు. వీరు తాజాగా రాత్రికి రాత్రే గట్టు ఎత్తును పెంచుతున్నారు. దీని కోసం గ్రామ సర్పంచి, అటవీశాఖ అధికారులకు ముడుపులు ముట్టజెప్పారు. శృంగవరప్పాడు, గోకర్ణపురం, లక్ష్మీపురం గ్రామాల పరిధిలో కూడా గుడివాడ, విజయవాడ ప్రాంతాలకు చెందిన బడాబాబులు రంగంలోకి దిగారు. మండవల్లి మండలంలోని నందిగామలంకలోని 600 ఎకరాలు, పులపర్రులోని వెయ్యి ఎకరాల్లో ఏలూరు, గుడివాడ ప్రాంతాలకు చెందిన పెద్ద పెద్ద వ్యాపారులు అక్రమ సాగు చేస్తున్నారు.

అధికారుల పల్లెబాట!

- ప్రతి అధికారీ గ్రామంలో బస చేయాలి
- వారానికి మూడు రోజుల పర్యటన
- జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం

గొడుగుపేట, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి అధికారీ గురువారం గ్రామాల్లో బస చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. జిల్లా అధికారులతో ఆయన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం జీవోనెం 1750 ప్రకారం జిల్లాలో ప్రతి అధికారి గ్రామాల్లో మూడు రోజులు పర్యటించి.. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారుల పరిస్థితులు పరిశీలించాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్యశాలలు తనిఖీ చేయాలని తెలిపారు. వాటి పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై నివేదికలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. గ్రామాల్లో ఎన్టీఆర్ గృహనిర్మాణం, నీరు-ప్రగతి, ఉపాధి హామీ, పింఛన్లు, రేషన్ కార్యక్రమాల అమలు వేగవంతం (మిగతా 2వ పేజీలో)



చోరీలకు అడ్డుకట్ట

- ప్రతి ఇంటిపై పర్యవేక్షణ
- అందుబాటులో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్
- జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

గొడుగుపేట, న్యూస్‌టుడే: ఊళ్లకు, యాత్రలకు వెళ్లాలంటే ఇకపై నిర్భయంగా వెళ్లవచ్చని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు శాఖ అభివృద్ధి పరిచిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊళ్లకు వెళ్లే సమయాల్లో ప్రజలు ఆ సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తే ఎల్‌హెచ్ఎంఎస్ ద్వారా పర్యవేక్షిస్తారన్నారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లు పర్యవేక్షించేందుకు మొట్టమొదటిసారిగా ఈ విధానాన్ని మచిలీపట్నం, గుడివాడ, నందిగామల్లో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. దీనికి సంబంధించి ఏపీ పోలీస్ పేరిట యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ప్రజలు ఇతర ఊళ్లకు వెళ్లే సందర్భాల్లో ఎన్ని రోజులు ఉండటం లేదో యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. నమోదు చేసిన అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి పోలీసులు వచ్చి ఇంటి వద్ద సీసీకెమెరాలు అమర్చి వెళ్తారని చెప్పారు. ఒక వేళ దొంగలు ప్రవేశిస్తే నెలకొల్పిన కెమెరాలు చిత్రాలను, లైవ్ వీడియోలను (మిగతా 2వ పేజీలో)



కొల్లేరులో రాబందులు!

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. అయినప్పటికీ ఆక్రమణల పర్వానికి అడ్డుకట్ట పడటం లేదు. గ్రామాల పరిధిలోని చెరువులను ఆయా గ్రామస్థులే ఆక్రమించి చేపల, రొయ్యల సాగు చేసి రూ. వేలకోట్లు ఆదాయం పొందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, పార్లమెంటు సభ్యుడు మాగంటి బాబులు కూడా కొల్లేరు ప్రాంతంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అక్కడి ప్రజలకు మద్దతుగా ఉన్నారు. బయటి నుంచి వ్యక్తులు వస్తే సహించేది లేదని వారు ఇప్పటికి అనేక మార్లు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ కొన్ని గ్రామాల్లో పెద్దలు పట్టించుకోకుండా ఈ వ్యవహారాన్ని గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు.

పెద్దల ముసుగులో..

కొల్లేరు గ్రామాల్లో పెద్దల కమిటీలు రాజ్యమేలుతున్నాయి. గ్రామానికి 10 నుంచి 15 మంది గ్రామ పెద్దలను ప్రతి రెండేళ్లకు ఎన్నుకుంటారు. వీరి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పరిధిలోని కొల్లేరు భూములను వేలం నిర్వహిస్తుంటారు. వచ్చిన ఆదాయాన్ని గ్రామావసరాలకు ఉపయోగించాల్సి ఉంది. కైకలూరు మండలంలోని ఓ చిన్న కొల్లేరు గ్రామానికి ఏడాదికి ఇలా భూములపై వచ్చే ఆదాయం సుమారు రూ.5 కోట్లకు పైగానే ఉంటుంది. ఈ ఆదాయాన్ని గ్రామంలో జాతరలు, శ్రీరామనవమి, ఇతర పండుగలకు ఖర్చు చేస్తుంటారు. ఇవి పోగా గ్రామంలోని ప్రతి కుటుంబానికి వాటాలు ఇస్తారు. తాజాగా పెద్దలు ఈ ఆదాయాన్ని భారీగా పక్కదారి పట్టిస్తున్నారు. రాజకీయ పార్టీల సమావేశాలు, కొల్లేరు సమస్యపై పోరాటానికి కైకలూరు, విజయవాడ, దిల్లీలకు తిరిగినందుకు ఖర్చులంటూ లెక్కలు రాస్తున్నారు. చివరికి అప్పులు చూపిస్తున్నారు. గ్రామ పెద్దలకు ఎదురు తిరిగే అవకాశం ఉండదు. అలా చేస్తే గ్రామం నుంచి వెలివేస్తారు. దీనిపై అడిగేవారు ఉండరు. ఇలా కొల్లేరు భూములపై వచ్చే ఆదాయాన్ని పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారు.



కొల్లేరులోకి భారీగా మేతల కట్టలు

ప్రమాదకర పరిణామం

బయటి వ్యక్తుల ప్రమేయం వల్ల కొల్లేరుకు ముప్పు పొంచి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. వారు ఇష్టానుసారంగా గట్లు వేయడం, హానికర రసాయనాలు వాడకం వల్ల సరస్సు భూభౌతిక స్థితి దెబ్బతింటోంది. కొల్లేరులో భారీ చెరువుల గట్ల వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి ఎగువ ప్రాంతాలకు వరద ముంపు వచ్చే ప్రమాదం ఉంది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కొల్లేరు ప్రాంతంలోకి బడాబాబుల ప్రవేశం లేకుండా, చెరువుల అక్రమ నిర్మాణాలు, సాగు లేకుండా అరికట్టాలని ప్రజలు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

అభయారణ్య చట్టం ప్రకారం నేరంగా పరిగణిస్తాం

కొల్లేరు అభయారణ్య చట్టం ప్రకారం సరస్సులో చేపలసాగు నిషేధం. దీనికి మూడేళ్ల జైలు, రూ.25 వేల వరకు జరిమానా ఉంటుంది. ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. గట్ల నిర్మాణాలపై ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నాం. అక్రమంగా వేసిన గట్లను ధ్వంసం చేస్తున్నాం. అభయారణ్యంలో అక్రమంగా గట్లు వేయడం, చేపల సాగు చేయడం, కిక్కిస తగలబెట్టడం, చేపల కోసం వేలం పాటలు నిర్వహించడం, పక్షులను వేటాడటం వంటి చట్టవ్యతిరేక చర్యలపై ఇప్పటికే అటవీశాఖ ఆధ్వర్యంలో కేసులు నమోదు చేస్తున్నాం. అభయారణ్య చట్టం ప్రకారం ఇవన్నీ నేరాలుగానే పరిగణించి తీవ్ర చర్యలు తీసుకుంటాం. **- రామచంద్రరావు, ఏసీఎఫ్**

అధికారుల పల్లెబాట!

(మొదటిపేజీ తరువాయి)

చేయాలన్నారు. గ్రామస్థులతో సభలు నిర్వహించి ప్రతి గురువారం అధికారులు గ్రామాల్లోనే రాత్రి బసలు చేయాలని సూచించారు. జిల్లాలో కల్తీలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో పాటు విస్తృత దాడులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈనెల 17న జిల్లా ఆహార సలహా మండలి సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబరు ఒకటి నుంచి వివిధ పథకాల లబ్ధిదారులు రెండు బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని, 16 నుంచి 30 వరకు యూనిట్లు గ్రౌండ్ చేయించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. మద్యం గొలుసు దుకాణాలు, ఇసుక ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది రైతులకు పంటరుణాలు ఇప్పటి దాకా రూ.3,200 కోట్లు మంజూరయ్యాయని, కౌలు రైతులకు రూ.400 కోట్ల రుణలక్ష్యం కాగా రూ.100 కోట్లు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు ప్రవాస భారతీయులు ముందుకు వస్తున్నారని, వారిచ్చే నిధులు దుర్వినియోగం కాకుండా సక్రమంగా ఖర్చుచేసేలా చూస్తామని చెప్పారు. జిల్లాలో 5 లక్షలకు పైగా ఉన్న డ్వాక్రా సంఘాల మహిళలు ఒక్కొక్కరు రూ.10 చొప్పున రూ.55 లక్షలు అంగన్‌వాడీ భవనాలకు ఖర్చుచేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. పలు అంశాలపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. జేసీ-2 మార్కండేయులు, ఇన్‌ఛార్జి డీఆర్వో వేణుగోపాలరెడ్డి, డీఎంహెచ్‌వో డా.టీవీఎస్ఎన్ శాస్త్రి, ఆర్డీవో పి.సాయిబాబు, జడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు అడ్డుకట్ట

(మొదటిపేజీ తరువాయి)

కంట్రోల్ రూంకు పంపుతాయని, వెంటనే అలారం మోగుతుందని వివరించారు. ఈ సమాచారం తక్షణం దగ్గరలోని బీట్ సిబ్బందికి అందుతుందని తెలిపారు. వెంటనే సిబ్బంది అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకుంటారన్నారు. ఒకవేళ దొంగతనం జరిగినా కెమెరాలు భద్రపరిచిన వీడియో చిత్రాలు కోర్టులో సాక్ష్యంగా ఉపయోగపడతాయని చెప్పారు. ప్రస్తుతం ఈ యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చని, 15 రోజుల్లో సీసీ కెమెరాలను కంట్రోల్ రూంకు అనుసంధానం చేసే ప్రక్రియ రూపుదాల్చుతుందని తెలిపారు. గూగుల్ ప్లేస్టోర్‌లో ఈ యాప్ ఉచితంగా లభిస్తుందని, ఆండ్రాయిడ్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ సేవలు కావాల్సిన వారు తమ పేరు, మొబైల్ నంబరు, చిరునామా వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని, ఈ నమోదు ప్రక్రియ తమ ఇళ్లనుంచి కూడా చేసుకోవచ్చన్నారు. వారికి నమోదు సంఖ్య కేటాయిస్తామని తెలిపారు. పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'రాష్ట్ర' వేడుక.. నిధులు లేక..

(మొదటిపేజీ తరువాయి)

అమ్మవారి ఆలయానికి వచ్చిన ఆదాయాన్నే వెచ్చించారు. ఈ ఏడాది కూడా దసరా వేడుకలు సెప్టెంబరు 20 నుంచి ప్రారంభం కానున్నాయి. నిర్వహణ కోసం రూ.4.5 కోట్లను వెచ్చించాలని నిర్ణయించారు. కనీసం ఈ ఏడాదైనా.. అమ్మవారి ఆలయానికి నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందా.. లేదా అనే విషయంలో స్పష్టత లేదు.

పది రోజుల్లో పది లక్షల మంది దర్శనం...

దుర్గగుడిలో జరిగే దసరా శరన్నవరాత్రోత్సవాలను ఏటా పది లక్షల మంది భక్తులు దర్శించుకుంటారు. దేశవిదేశాల నుంచి తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. ఈ పది రోజుల్లోనే ఏటా రూ.7 కోట్ల వరకూ ఆదాయం వస్తుంది. అయితే.. వచ్చినదానిలో 70 శాతం పైగా వేడుకల నిర్వహణకే ఖర్చవుతోంది. నిర్వహణ బాధ్యత అంతా దేవస్థానమే చూస్తుంది. మిగతా శాఖల సిబ్బంది అంతా నామమాత్రంగా వచ్చి వేడుకల విధుల్లో పాల్గొని వెళ్తుంటారు. వీరికి అవసరమైన వసతులు, రోజువారీ భత్యాలను దేవస్థానం చెల్లిస్తుంది. ఏటా ఉత్సవాల భద్రత కోసం వేల సంఖ్యలో పోలీసులు వచ్చి పాల్గొంటారు. వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లూ ఆహారంతో సహా దేవస్థానమే కేటాయిస్తుంది. చివరికి బారికేడ్ల కోసం రహదారులపై తీసిన గోతులను పూడ్చేందుకూ ఆర్అండ్‌బీకి బిల్లులు చెల్లిస్తారు.

వేడుకగా ప్రకటించారు.. బిల్లులు పంపారు..

2015లో రాష్ట్ర వేడుకగా ప్రకటించిన తర్వాత.. ఇక అంతా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతుందని భావించారు. కానీ.. ఒక్క ప్రభుత్వ శాఖ కూడా ముందుకొచ్చి పనులను చేపట్టలేదు. పైగా.. గత దసరా వేడుకల నిర్వహణలో పాల్గొన్న బిల్లులు చెల్లించాలంటూ అన్ని శాఖలూ బిల్లులను దేవస్థానానికి పంపించాయి. రెవెన్యూ, పోలీసు, వైద్యారోగ్య, మున్సిపల్, రోడ్లు భవనాలు, నగరపాలక సంస్థ, విద్యుత్తు, ఆర్టీసీ సంస్థలన్నీ వేడుకల్లో వారంతట వారే పాల్గొని ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. కృష్ణా, గోదావరి వంటి పుష్కరాలను నిర్వహించిన సమయంలో ఆయా శాఖలు ప్రత్యేకంగా నిధులను కేటాయించినట్టుగానే రాష్ట్ర వేడుకకూ కేటాయించాల్సి ఉంది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖలూ సమన్వయంతో ముందుకు సాగి వేడుకలను నిర్వహించాలి. కానీ.. గత రెండేళ్లుగా ఇవేవీ జరగడం లేదు. ఇప్పటికీ ఆలయ కార్యనిర్వహణాధికారి నేతృత్వంలోనే వేడుకలు జరుగుతున్నాయి. పైసా నిధులను కూడా ఏ శాఖా కేటాయించడం లేదు. ప్రభుత్వం కేవలం రాష్ట్ర వేడుక అంటూ ఓ జీవోను ఇచ్చేసి.. చేతులు దులుపేసుకుంది. తర్వాత దీనిపై కనీస ఆదేశాలు సైతం ఆయా శాఖలకు ఇచ్చింది లేదు. మరలాంటప్పుడు రాష్ట్ర వేడుక ఎలా అవుతుందనే దానికి రెండేళ్లుగా సమాధానం కోసం దేవస్థానం ఎదురుచూస్తోంది.

ఉన్న నిధులు కరిగిపోతున్నాయి..

ఆలయానికి సంబంధించి బ్యాంకుల్లో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లను సైతం అభివృద్ధి పేరుతో నెమ్మదిగా ఖర్చు చేస్తున్నారు. గతంలో రూ.130 కోట్ల వరకూ ఎఫ్‌డీలు ఉండగా.. ప్రస్తుతం రూ.83 కోట్లకు దిగిపోయాయి. ఆలయంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా.. ఉద్యోగుల జీతాలు, సంక్షేమం వంటి వాటి కోసమని దాచిన ఈ నిధులు తరిగిపోతున్నాయి. ఆదాయం వచ్చింది వచ్చినట్టుగా ఖర్చయిపోతుండటంతో.. భవిష్యత్తు అవసరాల కోసం దాచే పరిస్థితి ఉండటం లేదు. ప్రస్తుతం ఏటా రూ.70 కోట్ల వరకూ ఆదాయం, మరో రూ.30 కోట్ల వరకూ కానుకల రూపంలో వస్తున్నా అంతా ఖర్చయిపోతోంది. ఈ నేపథ్యంలో దసరా సమయంలో వచ్చిన రూ.7 కోట్లయినా మిగులుతాయనుకుంటే అదీ జరగడం లేదు.

పాలక మండలిపైనే బాధ్యత...

ప్రస్తుతం ఆలయానికి పాలక మండలిని దశాబ్దం తర్వాత ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో తాజాగా బుధవారం జరిగిన తొలి పాలక మండలి సమావేశంలోనూ దీనిపై తీర్మానం చేశారు. గత రెండేళ్లుగా నిధులను ఇవ్వనందున ఈ ఏడాది రూ.10 కోట్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నిధులను విడుదల చేయించడంలో వీరు ఎంతవరకూ సఫలీకృతులవుతారో చూడాలి. ప్రస్తుతం ఆలయ స్థాయిని పెంచుతూ ఈవోగా ఐఏఎస్ అధికారి సూర్యకుమారిని నియమించారు. కొన్ని దత్తత ఆలయాలను సైతం దేవస్థానం పరిధిలోనికి తీసుకొచ్చారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో భద్రాచలం సీతారాముల కల్యాణోత్సవం, సమ్మక్క సారక్క జాతరను రాష్ట్ర వేడుకగా నిర్వహించేవాళ్లు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఈ వేడుకలను జరిపేవాళ్లు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆ రెండు వేడుకలూ తెలంగాణకు వెళ్లిపోయాయి. అందుకే ప్రభుత్వం రాష్ట్ర వేడుకగా దుర్గగుడి దసరా వేడుకలను ప్రకటించింది. అయితే.. అమలులో మాత్రం అది కనిపించడం లేదు. కనీసం మూడో ఏడాదికైనా రాష్ట్ర వేడుక స్థాయిని కల్పిస్తే ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రోత్సవాలు మరింత అట్టహాసంగా జరుగుతాయి.

మంచి ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యం

గొడుగుపేట, న్యూస్‌టుడే: మంచి ఆహారపు అలవాట్ల ద్వారానే ఆరోగ్యం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లా అధికారులు, సిబ్బందికి ఆయన ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయించారు. శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు పాటించాలని సూచించారు. అధికారులు, ఉద్యోగులు మానసిక, శారీరకంగా మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని అన్నారు. అందు కోసమే ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేయించామని చెప్పారు. అధికారులతో పనిచేయించుకోవడంతో పాటు వారి ఆరోగ్యం కూడా పరిరక్షించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. చెడు అలవాట్లు విడిచిపెట్టి, మంచి అలవాట్లతో జీవనశైలిలో మార్పుతెచ్చుకోవాలన్నారు. ఆరోగ్యసూత్రాల గురించి కలెక్టర్ వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. తొలుత ఆయన వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అధికారులతోపాటు ఉద్యోగులకు ఆంధ్రా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఈసీజీ, ఎకో, లివర్, కిడ్నీ పరీక్షలు నిర్వహించారు. జేసీ-2 మార్కండేయులు, ఇన్‌ఛార్జి డీఆర్వో ఎం.వేణుగోపాలరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.టీవీఎస్ఎన్ శాస్త్రి, ఆర్డీవో పి.సాయిబాబు, జడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభించి బీపీ పరీక్ష చేయించుకుంటున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

గొడుగుపేట, న్యూస్‌టుడే: మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో పలువురు జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లో మరిన్ని మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని పలు వృక్షాలను పరిశీలించి వాటి గురించి ఆరాతీశారు. జేసీ.2.మార్కండేయులు, ఇన్‌చార్జి డీఆర్‌వో వేణుగోపాలరెడ్డి, జడ్పీసీఇవో సత్యనారాయణ, హౌసింగ్ పీడీ శరత్‌బాబు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కనీసం మెట్లు నిర్మించలేరా? కలెక్టర్ ఆగ్రహం

నూజివీడు, న్యూస్‌టుడే : పౌర సరఫరాల గోదాములోకి వెళ్లడానికి కనీసం మెట్లు నిర్మించలేరా అంటూ జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నూజివీడు పౌరసరఫరాల గోదాంను ఆయన సందర్శించారు. ఎత్తులో ఉన్న గోదాంలోకి వెళ్లడానికి మెట్లు లేకపోవడంతో. గన్‌మేన్ సహాయంతో ఆయన లోపలికి వెళ్లారు. మెట్లు లేకపోవడంపై సిబ్బందిని నిలదీశారు. పౌరసరఫరాల జనరల్ మేనేజరుకు ఫోను చేసి. అసలు గోదాంలను తనిఖీ చేస్తున్నారా అని ప్రశ్నించారు. నిల్వ, ఇతర దస్త్రాలను పరిశీలించారు. దస్త్రాలను పూర్తిగా పరిశీలించి, ఆయా వివరాలను తనకు నివేదిక పంపాలని తహసీల్దారు వనజాక్షి, మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణను ఆదేశించారు. రేషను డీలర్ల నుంచి బియ్యం తక్కువ వస్తున్నాయనే ఆరోపణలపై ఆయన బియ్యం, పంచదార, కందిపప్పు బస్తాలను ఎలక్ట్రానిక్ కాటాల ద్వారా తూయించి చూశారు. డీలర్ల నుంచి ఆరోపణలు రాకుండా వారు గోదాంకు వచ్చి, తూకం వేయించి తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో రంగయ్యను ఆదేశించారు. మండల పరిధిలోని మీర్జాపురంలోనూ కలెక్టర్ పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.అనూరాధ, పౌరసరఫరాల డీటీ ప్రసాద్ పాల్గొన్నారు.

బోర్డు నిర్లక్ష్యంతో ట్రిపుల్ ఐటీ సీటు కోల్పోయిన విద్యార్థి



విద్యార్థి రవి కిషోర్

బంటుమిల్లి, న్యూస్‌టుడే: సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు నిర్లక్ష్యం కారణంగా ట్రిపుల్ ఐటీ సీటు కోల్పోయానని స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థి యలవర్తి రవికిషోర్‌యాదవ్ విలపించాడు. కిషోర్ పదో తరగతిలో 9 జీపీఏ సాధించినట్లు ఫలితం వచ్చింది. 10 జీపీఏ సాధిస్తానన్న ధీమాతో ఉండగా ఈ ఫలితాలు నిరాశకు గురిచేశాయి. పాఠశాల డైరెక్టర్ సాబూ జాన్ సహకారంతో రీ వాల్యుయేషన్‌కు అర్జీ పెట్టాడు. ఎటువంటి మార్పూ లేదంటూ బోర్డువారు సమాచారం ఇస్తూ, విద్యార్థి రాసిన జవాబు పత్రం నకలును పంపించారు. దానిలో చూడగా నాలుగు మార్కుల ప్రశ్నకు సంబంధించిన జవాబుకు మార్కులు వేయలేదు. ఈ విషయాన్ని తిరిగి బోర్డుకు తెలియజేయగా, వారు పరిశీలించి నాలుగు మార్కులు కలిపి ఆ విద్యార్థి 10కి 10 జీపీఏ సాధించినట్లు మార్కుల జాబితా పంపారు. తొలిసారి మాదిరిగానే రెండోసారీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ట్రిపుల్ ఐటీ సీటు దక్కకుండా చేశారని రవి కిషోర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. 10కి 10 జీపీఏ వచ్చిందన్న ఆనందంకన్నా ట్రిపుల్ ఐటీ సీటు పోయిందన్న వేదనకు గురయ్యాడు. విద్యార్థికి జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారంటూ పాఠశాల వారు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి తప్పులు మళ్లీ చోటుచేసుకోకుండా, మరో విద్యార్థి ఈ విధంగా నష్టపోకుండా చూడాలని పాఠశాల డైరెక్టర్ జాన్ విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీశ్యామలాంబ అమ్మవారికి వెండి చీర

- ★ దాతల సాయంతో 7 కిలోల వెండితో తయారు
- ★ అమ్మవారి దర్శనంతో పులకించిన భక్తులు
- ★ 17న ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు

కైకలూరు, న్యూస్‌టుడే: శ్రీ శ్యామలాంబ అమ్మవారు గురువారం విశేష అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. గ్రామానికి చెందిన పలువురు దాతలు అందజేసిన 7కిలోల వెండితో అమ్మవారికి ప్రత్యేకంగా చీరెను తయారు చేయించి అమ్మవారికి అలంకరించారు. ఉదయం 9 నుంచి ఆలయ అర్చకులు నూతన రజత వస్తువులకు ప్రత్యేక పూజలు, విఘ్నేశ్వరపూజ, సంప్రోక్షణ చేసి అమ్మవారికి అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థాన సిబ్బంది, దాతల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి రజత అలంకారం విశేషంగా ఆకట్టుకుంది.



శ్రీ శ్యామలాంబ అమ్మవారికి తయారు చేయించిన వెండి చీర

17న సామూహిక కుంకుమార్చనలు: శ్రావణమాసం సందర్భంగా శ్రీశ్యామలాంబ అమ్మవారి ఆలయంలో 17న సామూహిక కుంకుమార్చనలు ఏర్పాటు చేసినట్లు ఆలయ మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. కుంకుమ పూజల్లో పాల్గొనే భక్తులు పూజాసామగ్రితో హాజరుకావాలన్నారు. అమ్మవారు అప్పటి వరకు రజత అలంకారంలో దర్శనం ఇస్తారన్నారు.

విజయవాడకు చేరుకున్న రాజీవ్ సద్భావనా జ్యోతి యాత్ర

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ పాటించి వాటిని ఆదర్శంగా తీసుకోవాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ మృతి చెందిన పెరంబదూర్ నుంచి రాజీవ్ సద్భావనాజ్యోతి యాత్ర గురువారం ఉదయం విజయవాడకు చేరుకుంది. దేశ సమగ్రత, శాంతికి చిహ్నంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ యాత్రకు మీసాల రాజేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీలు సాదరంగా స్వాగతం పలికారు. ఈ ఏడాది కర్ణాటక రాష్ట్ర రవాణా శాఖ ఛైర్మన్ ఎస్.ఎస్.ప్రకాశం నేతృత్వంలో ఈ జ్యోతి యాత్ర సాగుతోందని తెలిపారు. రాజీవ్‌గాంధీ మానవబాంబు దాడిలో మరణించిన అనంతరం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఈ సద్భావనా జ్యోతి యాత్ర ఈ నెల 19కి దిల్లీకి చేరుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మీసాల రాజేశ్వరరావు మాట్లాడుతూ శాంతి, అహింస, దేశ సమగ్రత కోసం రాజీవ్‌జ్యోతి సద్భావనాయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీసీసీ కార్యదర్శులు అన్వర్ హుసేన్, దుర్భేషుల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ సద్భావనా జ్యోతితో నగర కాంగ్రెస్ నాయకులు

నైపుణ్యంతో కూడిన విద్యకు కృషి

జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి ఈశ్వరరావు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన నాణ్యమైన విద్యను చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామని జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి ఈశ్వరరావు అన్నారు. స్థానిక గిరిజన బాలుర గురుకుల పాఠశాలను గురువారం ఆయన సహాయ సంక్షేమాధికారి రమేష్‌తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యాప్రమాణాలను చేరువ చేసే లక్ష్యంతో ఇప్పటికే జిల్లావ్యాప్తంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. వీటిలో జిల్లావ్యాప్తంగా పది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, భర్తీ చేసేందుకు ఇప్పటికే ప్రకటన జారీచేసి, దరఖాస్తులు స్వీకరించామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో భర్తీ చేస్తామని చెప్పారు. పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధనోపకరణాలను రూపొందించి, జిల్లావ్యాప్తంగా గురుకుల పాఠశాలలకు అందజేశామని, వీటి ఆధారంగా బోధన సాగించాలని సూచించామన్నారు. అనంతరం ఆయన పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, ప్రిన్సిపల్ కృష్ణమోహన్‌ను వివరాలడిగి తెలుసుకున్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఈశ్వరరావు

మచిలీపట్నం

సినిమాలు

శ్రీనటరాజ్- ఈ చరిత్ర **రేవతి-** దువ్వాడ జగన్నాథమ్ **మినీరేవతి-** నక్షత్రం **శ్రీవినాయక్-** జయ జానకినాయక **సిరికృష్ణ-** లై **సిరివెంకట్-** నేను రాజు నేనేమంత్రి **వెంకటేశ్వర-** జబ్‌హ్యారీమెట్‌సిజల్ **రాంశాంతి-** గ్రీన్‌కార్డ్ **రామరాజు-** -రారండోయే వేడుకచూద్దాం **బృందావన్-** బుద్ధారెడ్డిపల్లి బ్రేకింగ్‌న్యూస్

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణంలోని ఈడేపల్లి, జిల్లా కోర్టు సెంటరు,బలాముని పేట,తదితర ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ శ్రీనివాసబాబు తెలిపారు. విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 6.00 నుంచి 9.00 గంటలవరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

సమస్య మళ్లీ మొదలా!

పట్టణంలో మళ్లీ తాగునీటి సమస్యలు మొదలయ్యాయా అంటే అవుననే అంటున్నారు శివారు ప్రాంత ప్రజలు. వేసవిలో సైతం పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్న పాలకులు ప్రజల మన్ననలు అందుకున్నారు. గతకొన్ని నెలలుగా ప్రతిరోజూ తాగునీరు సరఫరా చేశారు. కానీ ఈ బుధవారం నుంచి రోజు విడిచి రోజు నీరు అందించడం, శివారు ప్రాంతాల ప్రజలకు సక్రమంగా తాగు నీరు అందకపోవడంపట్ల విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

★ తాగునీరు సక్రమంగా అందడంలేదంటున్న పట్టణవాసులు

★ రోజు విడిచి రోజు అందిస్తున్న పురపాలక సంఘం



ట్యాంకరు వద్ద నీళ్లు పట్టుకుంటున్న మహిళ

న్యూస్‌టుడే, గొడుగుపేట

పట్టణంలో 42 వార్డులు, 1.80లక్షల జనాభా ఉన్నారు. పట్టణానికి తరకటూరు సామూహిక రక్షిత నీటి పథకం నుంచి తాగు నీరు సరఫరా అవుతుంది. తరకటూరు చెరువుతోపాటు అనుబంధంగా ఉన్న పట్టణంలోని పుట్లమ్మ చెరువులో కూడా ప్రస్తుతం నీటి నిల్వలు క్రమేపీ తగ్గిపోతున్నాయి. దీంతో రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా చేస్తున్నా, ఏసమయంలో ఎంత సేపు వస్తాయో తెలియని దుస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. పట్టణంలోని శివారు ప్రాంతాలతో పాటు వలందపాలెం, పెయింటర్స్ కాలనీ, భాస్కరపురం, ఇనుగుదురు పేట, బలరాముని పేట, నిజాం పేట తదితర ప్రాంతాల్లో సక్రమంగా నీరు అందడం లేదని స్థానికులు వాపోతున్నారు. పేటల్లో ఒక ప్రాంతంలో పుష్కలంగా నీరు వస్తుంటే మరో ప్రాంతంలో నీళ్లు రావడం లేదని చెబుతున్నారు. పట్టణంలోని నీటి సరఫరా ఒకో ప్రాంతంలో ఒకో విధంగా ఉండటంతో నీళ్లు వచ్చే ప్రాంతాలకు వెళ్లి నీళ్లు పట్టుకుంటుంటే అక్కడి వారు అడ్డుకుంటున్నారని పలువురు మహిళలు వాపోతున్నారు.



శివారు ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు తాగునీరు నింపుకుంటున్న ట్యాంకర్లు

మురుగు నీరు సరఫరా

పట్టణంలో ఎక్కువశాతం మంది నీళ్లు సక్రమంగానే వస్తున్నాయని చెబుతున్నా మురుగునీరు సరఫరా అవుతుందని అరవగూడెం, బుట్టాయి పేట, మసీదురోడ్డు, ఇనుగుదురు పేట, మల్కాపట్నం, హౌసింగ్‌బోర్డు తదితర ప్రాంతాల ప్రజలు చెబుతున్నారు. పట్టణంలో ఎక్కువశాతం తాగు నీటి పైపులైన్లు డ్రైయిన్లలో కలిసిపోయి ఉన్నాయి. దీంతో పైపులు లీకు అయితే మురుగునీరు తాగు నీటిలో కలిసి సరఫరా అవుతుంది. ఎక్కువ ప్రాంతాల్లో ఈ సమస్య కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. వచ్చిన నీళ్లలో మొదటి 5 బిందెల వరకు మురుగునీరే సరఫరా అవుతుందని, మంచినీళ్లు వచ్చే సరికి సమయం అయిపోవడంతో నీళ్లు ఆగిపోవడం జరుగుతుందని ఇలా అయితే తాగు నీరు ఎలా పట్టుకోవాలని పలు ప్రాంతాల ప్రజల ప్రశ్నిస్తున్నారు. తాగునీటిపైపు లైన్లు మరమ్మతులకు గురైతే సిబ్బంది తక్షణం స్పందిస్తే చాలా వరకు సమస్య పరిష్కారం అవుతుంది. కానీ ఆదిశగా క్షేత్రస్థాయి సిబ్బందిపై అధికారుల పర్యవేక్షణ ఉండాల్సిన అవసరం ఉంది. పలు చోట్ల పబ్లిక్ కుళాయిలు సైతం మురుగునీటిలో ఉండి అధికారుల తీరును ప్రశ్నిస్తున్నాయి. ఇలా అనేక సమస్యల కారణంగా నీళ్లు వదిలినా అక్కరకు రాకుండా పోతున్నాయని పట్టణ వాసులు వాపోతున్నారు. తాగు నీరు వదులుతున్నామని అనుకుంటున్నారే కానీ క్షేత్రస్థాయిలో ఇబ్బందులు పట్టించుకోవడంలేదని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలోని అన్ని ప్రాంతాలకు సక్రమంగా శుద్ధజలం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బుట్టాయిపేటలో మురుగు నీటిలోనే తాగునీటి పైపులు

పుష్కలంగా నీటినిల్వలు: జస్వంతరావు, మున్సిపల్ కమిషనర్

పట్టణంలో అన్నివార్డులకు ప్రతిరోజూ నీరు అందించడానికి సరిపడా నీటినిల్వలు ఉన్నాయి. కానీ తరకటూరు సామూహిక రక్షితనీటి పథకం ద్వారా సరఫరా అయ్యే పైపులైన్‌కు మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపట్టిన పనుల కారణంగా ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కేవలం అక్కడి నుంచి పట్టణానికి నీరు సక్రమంగా రాకపోవడం కారణంగానే రోజు విడిచి రోజు నీరు అందించేలా చర్యలు తీసుకున్నాం కానీ నీళ్లు లేక కాదు. శివారు ప్రాంతాల వరకు నీరు అందించడానికి 15 ట్యాంకర్లు తిరుగుతున్నాయి. మురుగునీరు వచ్చినట్లయితే సమస్యను మాదృష్టికి తీసుకువస్తే తక్షణం చర్యలు తీసుకుంటాం.

నియోజకవర్గంలో నేడు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: గరాలదిబ్బ, బొర్రపోతుపాలెం, సీతారామపురం, సుల్తానగరం, ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామాల్లో గ్రామసభలను ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జీవీ సూర్యనారాయణ తెలిపారు.

★ ట్రాఫిక్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించే నిమిత్తం ట్రాఫిక్ డీఎస్పీ హుస్సేన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఆటోడ్రైవర్లకు నిర్వహిస్తారు.

★ బ్రహ్మపురం గణపతి దేవాలయంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు.

★ శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం 7 గంటల నుంచి కన్యకా పరమేశ్వరి, శక్తిగుడి, మహాలక్ష్మి అమ్మవారి గుడి తదితర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

అవీ..ఇవీ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో సాయిబాబా దేవాలయంలో గురువారం ఉదయం పూజలు నిర్వహించారు. భజన బృందం బాబాకథను కచేరీ చేశారు.

★ మండల పరిధిలోని సుల్తానగరం, ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామాల్లో ప్రత్యేకాధికారి మోషె ఆధ్వర్యంలో గ్రామ పర్యటనలు నిర్వహించి పలు సూచనలు చేశారు.

★ సీతారామపురం గ్రామంలో రహదారుల మరమ్మతులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

చిలకలపూడి: మంగినపూడి బీచ్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వేసిన మార్కింగ్ విషయంలో పలు అవకతవకలు ఉన్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తిరిగి మార్కింగ్‌ను సరిగా చేసి పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

★ బొర్రపోతుపాలెం గ్రామంలో రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. పాలకులు స్పందించి వాటికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కాలనీ కబుర్లు

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో తాగునీరు రంగు మారి వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

★ చిలకలపూడిలో ఉన్న పాండురంగా మున్సిపల్ హైస్కూల్ పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానికులు దోమల బారిన పడుతున్నారు.

★ కొత్తపేటలో మురుగునీరు సక్రమంగా పారేలా డ్రెయినేజి వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. చినుకు పడితే వర్షపు నీరు నిలిచిపోతుందని ఆరోపిస్తున్నారు.

★ పట్టణంలో రైతుబజారు ప్రాంతంలో వాహనాలు ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బంద్ విజయవంతం

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బంద్ విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారార్థం పట్టణంలో బంద్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కృష్ణా విశ్వ విద్యాలయానికి రూ.100 కోట్ల నిధులు కేటాయించి అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. మచిలీపట్నంలోని వరలక్ష్మీ పాలిటెక్నిక్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం తమ అజమాయిషీలోకి తీసుకుని బాగు చేయాలని వివరించారు. సంక్షేమ, వెనుకబడిన తరగతుల కళాశాలల హాస్టల్స్‌లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటినీ బలోపేతం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కీర్తి, మనోహర్, మన్మద, గోపి, లయప్ప, ధనుష్, విక్టరీపాల్, జానీ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కీర్తి, మనోహర్, మన్మద, గోపి, లయప్ప, ధనుష్, విక్టరీపాల్, జానీ తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

బ్రహ్మపురం (గొడుగుపేట), న్యూస్‌టుడే: పట్టణంలోని బ్రహ్మపురం గణపతి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పూజల్లో పట్టణంలోని పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారికి పూజలు జరిపించారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

ధరవరలు

కిలో రూపాయల్లో

వంగ 20, బెండ 14, దొండ 14, టమాట 30, సొర 05, 06, దోస 14, బంగాళదుంప13, పచ్చిమిర్చి 28, బీర 14, బీట్‌రూట్ 24, బీన్స్ 50, అలసందలు 28, చిలకడదుంప 24, క్యాబేజీ 14, అరటికాయ 7, 8, మునగ 05, 04, చామ 26, కాకర 16, కంద 26, కీరదోస 20, క్యాప్సికం 46, ఉల్లిపాయలు 29, క్యారెట్ 50, కొత్తిమీర 10, 05, గోరుచిక్కుడు 18 శుక్రవారం ఉదయం 7గంటల వరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్‌ఫోన్ 220100కు చేసి సంప్రదించవచ్చు.

మచిలీపట్నం

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

పెన్నమ్మదిబ్బ (కృత్తివెన్ను గ్రామీణం): ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేసే ఏకైక సంఘం యూటీఎఫ్ అని జిల్లా సంఘ కార్యవర్గ సభ్యుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ అన్నారు. లక్ష్మీపురం పల్లెపాలెం పంచాయతీలోని పెన్నమ్మదిబ్బ గ్రామంలో గురువారం యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సభ్యులు సైకం ఆదినారాయణ, కొప్పాడి సత్యనారాయణ, సీఆర్పీ సోమశేఖర్ పాల్గొన్నారు.

ప్రజలకు అత్యుత్తమ పాలన అందిద్దాం



రికార్డులు తనిఖీ చేస్తున్న బాబా ప్రసాద్

గొడుగుపేట,న్యూస్‌టుడే: ప్రజలకు అత్యుత్తమ పాలన అందిద్దామని మున్సిపల్ ఛైర్మన్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య విభాగాన్ని సందర్శించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు. నోటరీల పెండింగ్ గురించి ఉద్యోగులను ఆరాతీయగా ఎలాంటి పెండింగ్‌లు లేవని తెలుసుకుని వారిని అభినందించారు. పట్టణంలో గతంలో లేని విధంగా అద్భుతమైన పాలన అందిస్తున్నామని, ప్రజలతోపాటు ఉద్యోగుల సహకారం కూడా అవసరమని అన్నారు. ఇదే విధంగా ఎలాంటి పెండింగ్‌లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. విధి నిర్వహణలో అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయండి

ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవం రోజున పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న యానాదుల బాలలకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించాలని సంఘ సేవకుడు నిడుమోలు వెంకటేశ్వర ప్రసాద్ కోరారు. దేవునితోట, అమృతపురం, చింతగుంటపాలెం, నారాయణపురం యానాదుల కాలనీల్లోని పాఠశాలల్లో చదువుతున్న బాలలు ఆరోజు మధ్యాహ్న భోజనం లేక ఇబ్బందులు పడతారని దయచేసి సహకరించాలని కోరుతూ మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాదుకు వినతిపత్రం అందించారు. దీనిపై ఛైర్మన్ స్పందించి భోజనం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.

తెదేపా పేదల ప్రభుత్వం



రైతులకు 1బి పత్రాలను అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు తదితరులు

కోన(పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: తెదేపా పేదల ప్రభుత్వమని జడ్పీటీసీ సభ్యుడు లంకే నారాయణ ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కోన గ్రామంలో మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇటీవల కాలంలో పలు భూ సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నారని వాటన్నింటినీ సకాలంలో పరిష్కరించేందుకే ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. అంతేకాకుండా రైతులకు సంబంధించిన అన్ని సమస్యలను ఆన్‌లైన్‌లో పరిష్కరించడం వల్ల మళ్ళీ ఆ సమస్యలు ఉత్పన్నం కావని తెలిపారు. నెలకుర్రు పీఏసీఎస్ అధ్యక్షుడు తలారి సోమశేఖర్ మాట్లాడుతూ మూడో విడత మీ ఇంటికి మీ భూమి కార్యక్రమానికి రైతుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా రైతుల సేవలో రెవెన్యూ అనే నినాదంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. తహసీల్దారు నారదముని మాట్లాడుతూ గతేడాది వచ్చిన అర్జీలను దాదాపు పరిష్కరించిన తాము ఈ ఏడాది కూడా అదే విధంగా వ్యవహరిస్తామని చెప్పారు. కోన గ్రామ సభకు సంబంధించి మొత్తం 51 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో సర్పంచి కోమటి ఏసుపాప, కోమటి వెంకటేశ్వరరావు, ఏఆర్ఐ అనూరాధ, పలువురు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు



మాట్లాడుతున్న ఎంపీడీవో సూర్యనారాయణ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తారని ఎంపీడీవో జీవీ సూర్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని పోలాటితిప్ప, గోకవరం, సిరివెళ్లపాలెం గ్రామాల్లో గృహ నిర్మాణ అంశానికి సంబంధించి గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం తదితర పథకాల ద్వారా పేదవారికి సొంతింటి కలను సాకారం చేసే ప్రయత్నంలో ఉన్నాయన్నారు. అర్హులైన పేదలందరూ అర్జీలు పెట్టుకోవాలని వివరించారు. సొంతిల్లు ఉన్నవారు కూడా కొందరు దరఖాస్తులు చేసుకుంటున్నారని ఒకే కుటుంబానికి సంబంధించిన వారు దరఖాస్తులు పెట్టుకోవాలనుకుంటే వారి ఇంట్లో ఇద్దరు కుమారులకు వివాహమై ఉండాలన్నారు. తండ్రికి సొంతిల్లు ఉండి కుమారుడికి వివాహమైన పక్షంలో కుమారుడు అర్జీ పెట్టుకోవడానికి అర్హుడని వివరించారు. ప్రాధాన్యతా క్రమంలో అర్హులైన వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హోదా కల్పించాలి



వేణుగోపాలరెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

గొడుగుపేట,న్యూస్‌టుడే: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ గురువారం ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ నాయకులు గురువారం కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి డీఆర్వో వేణుగోపాలరెడ్డికి వినతిపత్రం అందించారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు పట్టించుకోవడం లేదని అన్నారు. కె. వినయ్‌కుమార్, పాల్‌నేహమ్య, సుకన్యపాల్, పాస్టర్ ఇస్మాయిల్, స్వామియేలు తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవలో స్వచ్ఛంద సంస్థలు



సమావేశంలో పాల్గొన్న సంస్థల ప్రతినిధులు

పరాసుపేట (గొడుగుపేట),న్యూస్‌టుడే: ఆయా సంస్థలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని త్రిపుర సుందరీ ఫౌండేషన్, అమెరికాలో సేవలు అందిస్తున్న ఆశాజ్యోతి ఫౌండేషన్‌ల సభ్యుల ఆత్మీయ అభినందన సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు వక్తలు ఆ సంస్థల సేవలను కొనియాడారు. త్రిపుర సుందరి ఫౌండేషన్ కార్యదర్శి వింజమూరి శివరాం మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా. అశ్వినీకుమార్, డా. శివప్రసాదుల ఆధ్వర్యంలో గత 21 సంవత్సరాలుగా ఉచిత డయాబెటిక్ చికిత్సాకేంద్రం నిర్వహిస్తున్నారనీ, ఇప్పటివరకు 2.56లక్షల మంది ఉచితంగా సేవలు పొందారన్నారు. ఈ కార్యక్రమానికి ఆశాజ్యోతి ఫౌండేషన్ నిర్వాహకులు మందుల రూపంలో సాయం అందించడం ముదావాహమన్నారు. ఆశాజ్యోతి ఫౌండేషన్ సంస్థాపకులు పులి శేఖర్‌తోపాటు ఘంటా హేమంత్, డా. అశ్వినీకుమార్, డా. పి.గోవిందరావు, డా.ప్రసన్నకుమార్, డా. వీవీ సుబ్బారావు, రవీంద్ర మెడికల్స్ అధినేత నాయుడు రవీంద్రనాధ్‌తదితరులు ప్రసంగించారు.

సమ్మర్‌స్టోరేజి ట్యాంకు నిర్మించాలి

భాస్కరపురం,న్యూస్‌టుడే: రానున్న కాలంలో పట్టణ ప్రజల అవసరాల దృష్ట్యా సుమారు 200 ఎకరాలలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించాలని పట్టణ భాజపా నాయకులు పంతం గజేంద్ర విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఉన్న సమస్యలపై భాజపా నాయకులు మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్‌ను కలిశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోనేరు సెంటరులో స్థూపం గ్రానైట్‌రాళ్లు ఊడిపోయాయని, విజయవాడ నుంచి మంచినీటిని నేరుగా పైపులైన్ ద్వారా పట్టణానికి తీసుకురావాలని కూనపరెడ్డి శ్రీనివాసరావు కోరారు. పలు సమస్యలతో కూడిన అర్జీని ఛైర్మన్‌కు అందజేశారు. పద్మరాజు, పాండు రంగారావు,మురళీకృష్ణా, వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, సతీష్, రంగనాధం,సుశీలా, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఈ పోస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి



దుకాణదారులతో మాట్లాడుతున్న గీతాదేవి

గొడుగుపేట,న్యూస్‌టుడే: ఈపోస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని మండల వ్యవసాయాధికారి గీతాదేవి ఎరువుల దుకాణదారులను ఆదేశించారు. గురువారం పట్టణంతోపాటు ఆయా ప్రాంతాల ఎరువుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిదుకాణదారుడు నిబంధనలు పాటించాల్సిందేనన్నారు. గత రెండు సీజన్‌లుగా ఈపోస్ ద్వారా ఎరువుల విక్రయించని సీతారామపురానికి చెందిన లక్ష్మీ జనరల్ మర్చంట్స్, సీతారామ ఫెర్టిలైజర్స్‌లతో పాటు నెలకుర్రు సీతారామ ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్, ఎన్.గొల్లపాలెంకు చెందిన తారక ఫెర్టిలైజర్స్, మచిలీపట్నానికి చెందిన విశ్వాస్ దుకాణాల లైసెన్సులు రద్దుచేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిర్దేశించిన నిబంధనల మేరకు దుకాణాల ఎదుటు ఎరువుల ధరలు ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని, ఎమ్మార్పీ ధరలకు ఎరువులు విక్రయించాలని సూచించారు.



ప్రమాదకరంగా మలుపు

గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఆంజనేయస్వామి ఆలయం ప్రాంతంలో ఉన్న మలుపు ప్రమాదకరంగా మారింది. పలు మార్లు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ఆ ప్రాంతంలో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేశారు. కానీ మలుపులో రహదారుల పక్క నిర్మాణాలు రోడ్డుపైకి చొచ్చుకు వచ్చేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని మరిన్ని ప్రమాదాలు జరగక ముందే స్పందించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, సుల్తానగరం (గొడుగుపేట)

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES

AUTOMOTIVE

VEHICLES FOR SALE

AP 16EF 4908, Eicher 480 Tractor 2015 Model ఏ కండిషన్‌లో ఉన్నది ఆ కండిషన్‌లో అనే పద్ధతిపై అమ్మకానికి కలదు. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్. ✆ 85006 67217.

AP16CU5221 Eicher 485 Tractor 2013 Model ఏకండిషన్‌లో వున్నది ఆకండిషన్‌లో అనే పద్ధతిపై అమ్మకమునకు కలదు. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్. ✆ 85006 67217.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Huge Income Per Month Regular. If You Join us. Needy Meet Us Vijayawada. ✆ 9916253674.

Jubilee Inst. of Fashion Design Offering: District wise Franchisee. Start u r own Institute. Low Invest. Ph: 8897375861.

శ్రీ క్యాండిల్స్: మైనపువత్తులు మీ ద్వారా తయారుచేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73959 09546, 80561 01021.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్, సాయి విగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788, (నో ఛార్జెస్).

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెII 20 వేలు పైగా ఆII, బై బ్యాక్ అగ్రిమెంట్. స్వె ఇంజనీరింగ్ కంII, విజయవాడ. ✆ 88972 67259.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ & మూతలు తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరకు కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 98483 43452.

ఆర్గానిక్ కంపెనీ కొరకు మండలం/ తాలూకా స్థాయిలో Stock పాయింట్ కావలెను. Rent + జీతం + కమీషన్ (4000/- + 12,000 + 5%) కలదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిం దిగా పాఠకులకు సూచిం చడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసు కుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధ మైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించే సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రక టనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

FOR SALE

గుడివాడ పట్టణంలో రన్నింగ్‌లో ఉన్న ప్రముఖ A/C రెస్టారెంట్ లీజు/ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 79896 43897, 83285 55629.

BUILDING & CONSTRUCTION

ARCHITECT & ENGINEERS

ఆన్‌లైన్‌లో బిల్డింగ్ ప్లాన్లు కార్పోరేషన్/ CRDA పరిధిలో అప్రూవల్ చేయించబడును. వాస్తు, Ln.N. సుధాకర్, Govt, ఆదరైజ్డ పర్సన్. ✆ 93973 41745.

EDUCATION

బాలశ్రీవిద్య అకాడమీ NEET లాంగ్ టర్మ్ (D/S) సీటు గ్యారంటీ బ్యాచ్ (20) ప్రారంభమైనవి. అడ్రస్సు: స్టోనోవిజన్ ఎదురు, పటమట, VJA. ✆ 92464 61552.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

HOME TUITIONS

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

JOB TRAINING

A Mega Workshop & Job Mela! Aug: 12th, 13th, Passouts of MBA, MCA & Engg. Awaiting Good Job, Freshers & Students are welcomed. Cont: 73824 58282.

HOME NEEDS

సత్య డోర్ కర్టెన్స్ నందు లేటెస్ట్ మోడల్స్ రెడీమేడ్ & ఫ్లాట్ డోర్ కర్టెన్స్ హోల్‌సేల్ రేట్లకే. గవర్నర్‌పేట, MG రోడ్, VJA-2. ✆ 90322 92999.

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

జ్యోతిష్యం నేర్చుకోండి ICAS సంస్థవారిచే జ్యోతిష్య ప్రవీణ సంII కోర్సు (ప్రతీ ఆదివారం) తేది: 13-8-17 నుండి క్లాసులు ప్రారంభము. Ct: శివవిహార్, సత్యనారాయణపురం. * 73093557899, 9949156926.

REAL ESTATE

FLAT FOR SALE

గుణదల 10 నన్న రోడ్డులో Power Grid దగ్గర, Main Roadకు ఆనుకొని, Gated కమ్యూనిటీలో 2&3 BHK ఫ్లాట్లు అమ్మకం. pmay స్కీము వర్తిస్తుంది. EMI సౌII 90% Loan ✆ 95053 31020.

35 లక్షలకే విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. NTR హౌసింగ్ సంప్ర: 92464 82022, 94401 20033, 73372 43565.

VJA: NTR Health యూనివర్శిటీ ఎదురు, నాగార్జున నగర్‌లో RRSA యలమంచిలి ఫ్లైట్స్‌లో New Luxury 4 BHK (3,469 S.Ft) Flat Ready. ✆ 99638 86633.

2 BHK Fully Furnished West Facing Flats in Currency Nagar, 3rd Road for Sale. ✆ 91004 42643, 91004 42647.

2 BHK Budjet Flats in Ramavarappadu for Sale. Loan Facility Available. Cont:✆ 91004 42651, 91004 42642.

గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, సాఫ్ట్‌వేర్ కంపెనీస్ L&T మేధా టవర్స్ NH కు 0.2 KM దూరంలో మెగా గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌లో క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్, జిమ్, రెస్టారెంట్స్, మల్టీపర్పస్ హాల్, క్లినిక్, పార్కుస్ సూపర్ మార్కెట్, ఇండోర్ గేమ్స్ మొII సౌకర్యములతో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ బ్యాంక్‌లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 82222, 91000 83333.

A.P. నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ. 16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

కృష్ణలంక, 2 BHK, రవీంద్రభారతి వెనుక, ఫైనాన్స్ 3వ ఫ్లోర్, 930 చ.అ., 44 చ.గ.లు కార్ పార్కింగ్‌తో & పెనమలూరు, 3 BHK, గ్రౌండ్ ఫ్లోర్, పాత రసనాబార్ ముందురోడ్డులో, 1200 చ.అ.లు, కార్ పార్కింగ్, హైవేకి 5వ బిట్, గ్రీన్ హౌసింగ్ అమ్మకం. సంప్ర: 73311 38911.

కానూరు మురళీనగర్ నందు నిర్మాణం పూర్తి కాబడుతున్న వెంకటరమణ అపార్ట్‌మెంట్ నందు అన్ని సౌకర్యములతో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకం. ✆ 97056 78448, 98856 14418.

HOUSE FOR SALE

41 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చII గIIలలో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌకII తో అమ్మకం. ✆ 80961 23123.

LAND FOR SALE

నున్న SBI సెంటర్‌కి 3KM దూరంలో పామ్ గెస్ట్‌హౌస్‌లకు అనువైన ప్లాట్స్/ (40 అIIరోస్), సెంటు లక్ష రూII అందుబాటులో 25, 50 సెంట్లు, ఎకరం. కొండేటి రాంబాబు ✆ 98496 08527.

PLOT FOR SALE

ఉయ్యూరు దగ్గర CRDA ఫ్లాట్స్ చII గII 5,900/-, 80% బ్యాంక్‌లోన్ బందర్‌రోడ్డుకి అతి చేరువలో, సిటీబస్‌రూట్, తక్షణం ఇళ్ళు కట్టుకొనుటకు ఫ్లాట్స్ 9 గ్రాII గోల్డ్. రిజిII ఫ్రీ ✆ 92907 29258.

శ్రావణమాసం ఆఫర్: 8 గ్రాII గోల్డ్ + రిజి.ఫ్రీ, బందరురోడ్డు, పామర్రు దగ్గర ఉయ్యూరులో ఇళ్ళు దగ్గర, ఇళ్ళు కట్టుకొనుటకు ఫ్లాట్స్ + మంటాడ రోడ్డు పేస్‌లో CRDA ఫ్లాట్స్ ✆ 88018 03689.

ఫ్రీ రిజిస్ట్రేషన్ గణపవరం దగ్గర విస్సన్నపేట వెళ్ళే హైవే ఫేసింగ్‌తో ఫ్లాట్స్ ప్రతి ఫ్లాట్‌కి పది సంII వయస్సుగల రెండు మామిడి చెట్లు కలవు. ✆ 99669 66796.

4 Cents (200 Sq.yards) near Kondapally Panchayat Office at Kondapally village. Opp: HP Petrol bunk on highway Ph: 9849684357.

విజయవాడ గుంటూరు మధ్య SUN-RISE ప్రాజెక్ట్స్ గేటెడ్ కమ్యూనిటీ మెగా వెంచర్ APCRDA, RERA నిబంధనలతో విల్లాలు & ఓపెన్ ప్లాట్లు. రఫీ. ✆ 99661 49858.

ఉయ్యూరుకి 2 KM దూరంలో రోటరీ కంటి హాస్పిటల్ దాటిన తర్వాత వీరవల్లి గ్రామంలో 10 సెంట్లు నివాస స్థలం అమ్మకానికి కలదు. సెంటు: 2 1/2 లక్షలు. & నూజివీడుకి 2KM దూరం అన్నవరం హైవేకి 3వ బిట్టు 20 సెంట్లు నివాస స్థలం అమ్మబడును. సెంటు: లక్ష 10 వేలు. 99855 02348, 98491 82006.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చIIగII రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 99897 89749.

ఓంకారేశ్వర్ హౌసింగ్ రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహనిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర. ✆ 83670 55599.

60 అ. తారురోడ్డు ఫేసింగ్‌తో, 1000, 500 గ. ప్లాట్లు అపార్ట్‌మెంట్స్‌కి, కాలేజీలకు అనుకూలం. రాజధానికి, రింగ్‌రోడ్డుకి దగ్గర్లో. చ.గ. రూ. 1800/- ✆ 99666 41969.

VJA నున్నలో సెంట్ స్థలం రూ. 90 వేల (గజం రూ. 1875 లు) కే. వికాస్ కాలేజ్ రోడ్‌లో పాతిక సెంట్ల స్థలం అమ్మకానికి కలదు. ఫోన్: 9951069130.

అమరావతికి అతి చేరువలో విజయదుర్గ ఎస్టేట్స్ వారి CRDA అప్రూవల్ కలిగిన ఇండ్ల స్థలములు తక్కువలో అమ్మకానికి కలవు. ✆ 97039 22228, 73967 19776.

మంగళగిరి నేషనల్ హైవే LEPL Mid Well City ఎదురుగా హ్యాపీ క్లబ్ వెంచర్లో తూర్పు, దక్షిణం రోడ్లుగల ప్లాట్లు నెం: 878, 883 - 510 చII, చIIగII: 10 వేలు. ✆ 97048 37308.

SHOP FOR SALE

బందరురోడ్డు, పటమట నందు ఫుల్ రన్నింగ్ కండీషన్ గల బట్టలషాపు (1000 S.Ft.) స్టాక్ మరియు ఫర్నీచర్‌తో కలిపి అమ్మకం. అడ్వ: 40,000. ✆ 99128 13810.

మొగల్‌రాజపురం సిద్ధార్థ కాలేజ్ ఎదురుగా NVKR టవర్స్‌లో సెల్లార్‌లో షాపు నెం: 15 అమ్మబడును. ✆ 97048 37308, 70320 71789.

LEASE

రాజమండ్రి బస్‌స్టాండ్ ఎదురుగా కోటిపల్లి సెంటర్‌ను లీజుకు సంప్ర: రాజమండ్రి, శాటిలైట్‌సిటీనందు R.O. వాటర్ ప్లాంట్ లీజుకు ఇవ్వబడును. Cell: 94403 41891.

TO-LET

VJA 1 టౌన్ పూలబావి వీధి (బావి పంపులరోడ్) Ex. MLA ఆఫీస్ ప్రక్కన 2 ఫ్లోర్ 3 B/R & 2 హాల్స్ గల ఫ్లాట్ 2 వీలర్ పార్కింగ్‌తో అద్దెకు. (శాఖాహారులకు). ✆ 92461 65560.

కనకదుర్గమ్మ వారధి దాటిన తర్వాత తాడేపల్లి, పాతూరు రోడ్డు, అతిధి ఎన్‌క్లేవ్ నందు 3 B/R ఫ్లాట్ వుడ్‌వర్క్, కార్‌పార్కింగ్, జనరేటర్‌తో అద్దెకు కలదు. ✆ 91107 46843.

COMMERCIAL

వెటర్నరీ కాలనీ, వినాయక థియేటర్ దగ్గర, NEXA షోరూం ప్రక్కన 5 రూమ్స్ + Hall గల 500 చIIగII ఖాళీ స్థలమును ఆఫీసులకు, గోడౌన్స్‌కు, బోటిక్‌లకు Etc.. కోరిన విధంగా అద్దెకు. ✆ 88851 21444.

JOBS

All Jobs in Singapore & Malaysia. Qly: Inter, Degree, Diploma, P.G's. Salary + Food + Room. Dial Institutions. ✆ 94939 18211.

కపిల్‌చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ విజయవాడ లీగల్‌సెల్‌లో పనిచేయుటకు అకౌంట్ ఆఫీసర్స్, అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వయస్సు: 30 సంIIలోపు వారు సంప్రII 9912347892.

Night Duty చేయుటకు కావలెను. ★ The Professional Couriers, Behind Old Govt Hospital, VJA-3 ✆ 89772 72741.

విజయవాడలోని ప్రముఖ బ్రాండెడ్ కంపెనీనందు పనిచేయుటకు డెలివరి బాయ్స్ (గర్ల్స్ కూడా) డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి & టెలికాలర్స్ కావలెను. ✆ 91609 91777, 81437 77678.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ -25 No's, కంప్యూటర్ ఆపరేటర్స్ -4 No's, టీమ్ లీడర్స్ - 4 No's కావలెను. ✆ 83338 58601, 79813 02084.

తాడేపల్లిలోని ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు స్టీవార్డ్స్ & వెయిటర్స్ కావలెను. సంప్ర: 85209 83855.

భవిష్య డెవలపర్స్ Ltd కంపెనీకి GMలు, AGMలు, SMMలు కావలెను. Salary: 15 to 25,000/- + ఇన్సెంటివ్స్ ✆ 81210 18020.

Computer Operator Jobs for Freshers/ Females. Free Training, No Target, Direct Placement. Q: Inter/ Deg/ Diploma. ✆ 98481 89218.

Wanted Pharmacist with Certificate. Freshers Only. Contact: Singari ENT Hospital, Suryaraopet, VJA-2 ✆ 0866-2433234, 92901 27313.

Wanted Female Sales Executives for New Mobiles Store. Age: 22 to 30 Y, Near Vijaya Talkies, Eluru Road ✆ 93945 76789, 93939 39488.

Wanted Accountants with 5+ Yrs Exp in Construction Industry to work in Vijayawada. Bhadrachalam, Anuppur (MP), Kobra (CG). Walk in from 10 AM to 6 PM at Ciscons Constructions Pvt. Ltd. Plot No. 39, KP Nagar, VJA. ✆ 0866-2493399.

A Start up Electronics Company Requires Marketing & Sales Executives. Qly: Fresher MBA/ Any Degree. ✆ 97034 55550.

Wanted Accountant 2 to 5 Years Experience for Real Estate Company in Vijayawada. Mail C.V - sumedhaconstructionsap@gmail.com ✆ 91004 42642.

Wanted Centre Associate at Grow PWD VIJ, Preferable MSW (or) 2 + Exp in Marketing. vacancys.india@gmail.com ✆ 70329 01647.

Milk Plant required staff for Exp Production Manager, Lab Techinician, Lab Assistant, Marketing Manager, Sales Executives, HR (F) ✆ 97033 33619.

B.Tech Civil/ Mech/ EEE/ EC (Freshers) Accountants. Exp, Hardware & Net Working/ ITI/ Diploma/ Admin Comp - Operators. ✆ 76590 33855.

Experienced Managers 15-20K & Data Entry Operators 8-10K. Required for Sony Service at Vijayawada, Khandari Road. ✆ 80749 29064, 97048 87799.

Wanted M/F experienced Telecallers for FA Capital. Sal: 10,000/- Qly: Inter/ Degree Time: 9:30am - 6:30pm ✆ 99489 44744.

Data Entry Operators (FEM): Typing Speed WPM/ 40 to 60. Salary: 6K to 8K/ Home based Projects on Monthly Payments. ✆ 81064 28630/ 95538 91525.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ వారికి రికవరీ & కోర్టు వర్క్ చేయుటకు 30 సంIIలలోపు వయస్సు కలవారు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. అర్హత, అనుభవం వున్నవారికి ప్రాధాన్యత. ✆ 96525 19891, 99635 52702.

గోదావరి అర్బన్‌లో పనిచేయుటకు ఫైనాన్స్, బ్యాంకింగ్, టిటిఫండ్స్ 3 సంIIలు ఆపైన అనుభవం గల మేనేజర్స్-3, ABM -6, SO-12 కావలెను. ✆ 90143 76555, gumccslgun@gmail.com

దివ్యాంగులరా సరైన ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారా? Grow ప్రోగ్రామ్ ద్వారా కీలక నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. ✆ 70329 01647, 73311 49646.

కంప్యూటర్ ఉన్నవారికి Online Home based డేటా ఎంట్రీ (టైపింగ్) వర్క్స్ కలవు. డైలీ పేమెంట్స్ కలవు. No Targets. ✆ 90591 00048.

విజయవాడ నందు గల ప్రముఖ మొబైల్ షాపులో పనిచేయుటకు అనుభవజ్ఞులైన యువతులు కావలెను. జీతం: 10,000/- పైన. సంప్రదించండి. ✆ 97033 81234.

1500/- లకే కంప్యూటర్ శిక్షణ. డిటిపి, ఫోటోషాప్, పేమేకర్, ఇంటర్‌నెట్ కోర్సు నేర్పించి వెంటనే రూ. 10,000/- ల జాబ్ ఇప్పించబడును. సంప్రదించండి. ✆ 99851 53399.

విప్స్ బెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవంతో పాటు డిగ్రీ/ PG అర్హత, కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన రిసెప్షనిస్ట్ (Male) కావలెను. ప్రకాశంరోడ్, VJA ✆ 0866-6631234.

అర్జెంట్ కావలెను. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, మంగళగిరిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కంIIలో హెల్పర్స్, ప్యాకర్స్, సెగార్డ్స్, టెలికాలర్స్ కావలెను. ఉ: 5th - డిగ్రీ. జీII 12,600/- to 18,000/- ✆ 9121572916.

మచిలీపట్నంలో గల ప్రముఖ ప్రైవేట్ సంస్థ నందు పనిచేయుటకు 10th to డిగ్రీ చదివిన ఉత్సాహవంతులైన యువతి/ యువకులు కావలెను. సంప్ర: 70131 57076.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

సింగపూర్, స్పైన్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

మా సంస్థలో విజయవాడ, గుంటూరులలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్- 3, హౌస్‌కీపింగ్ బాయ్స్- 10 మంది, అకౌంట్స్ చేయగల కంప్యూటర్ ఆపరేటర్ & 10th (P/F) కారు డ్రైవర్ కావలెను. ✆ 93484 59770.

ఏలూరురోడ్డు, విజయటాకీస్ వద్ద, 80 మంది హాస్టల్ విద్యార్థులకు భోజనం తయారుచేసి, హాస్టల్ చూసుకొనుటకు (వార్డెన్) 3 వ్యక్తులుగల ఫ్యామిలీ కావలెను. (ఫ్రీ వసతి). ✆ 94411 65367.

పూజారులు కావలెను. కృష్ణాజిల్లా పామర్రులో సాయిబాబా మందిర ఆవరణలోని బాబా, విఘ్నేశ్వర, దత్తాత్రేయ ఆలయాలకు పూజారులు కావలెను. మంచి వేతనము, ఇతర సదుపాయములు కల్పించబడును. ✆ 98480 25680.

R.P. సంస్థలో పనిచేయుటకు ఆయాలు, సె.గార్డులు, అనుభవం కల్గిన గుడ్ లుకింగ్ లేడీ ఇన్‌ఛార్జి కావలెను. Age : 25-40 సం.లోపు, Qly : డిగ్రీ, ఉచిత భోజనం, మంచి జీతం ✆ 91213 59388.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలో మీ ఖాళీ టైంలో 3 లేక 4 గంటలు Work చేస్తూ 15,000 సంపాదించే అవకాశం. Age: 20+ ✆ 90141 54444.

గన్నవరంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ఆఫీసర్స్ కావలెను. జీతం గార్డ్‌కి 7 వేలు, ఆఫీసర్స్ 12 వేలు ఉంటుంది. ✆ 84669 96958, 95500 99468.

వైజాగ్ & చెన్నై మ్యానుఫ్యాక్చరింగ్ MNC Ltd. కంIIలో పనిచేయుటకు Dip, B.Tech, Mech, EEE, ECE (2014 to 17) ట్రైనీ ఇంజనీర్స్ -40 No's, BPO's (B.Tech, MBA, MCA, Inter, Any డిగ్రీ, Dip, B.Tech, Autocad 2D, 3D, 15 No's), I.T.I., ఫిట్టర్స్, ఎలక్ట్రికల్స్, డీజిల్ మెకానిక్ కావలెను. ✆ 9010767849.

ప్రముఖ రెడీమేడ్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ కొరకు ఆపరేటర్స్ 20 No's, క్వాలిటీ కంట్రోలర్స్ -2, టెక్నీషియన్స్ -2 కావలెను. ఉచిత వసతి కలదు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 90307 52911.

ACCOUNTING

టాక్స్ పనులను (Business Accounts, GST, TDS, ESI, PF) విజయవాడలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. ✆ 9292959527.

TOURS & TRAVELS

Sep -15: కావేరి పుష్కర యాత్ర రామేశ్వరం, గురువాయూరు 31 క్షేత్రాలు 10 రోII ★ Sep -26: పూరి యాత్ర 5 రోII విశాల్ మహాలక్ష్మి టూర్స్ ✆ Ph: 9849677544

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రోజుల యాత్ర లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం, మూకాంబిక 7 రోII 7200/- 10-9 & 15-9 ★ కాశీనిబూర్, కాశీ, ప్రయాగ, 3రోII వII భోII 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్7674806567

Free స్టార్‌క్రూయిస్ షిప్ indi-pandance day ఆఫర్ ఆగష్టు 15thలోపు మలేషియా టూర్ బుక్ చేసుకోండి. 3 days స్టార్‌క్రూయిస్ Free ట్రావెల్ Date after 1st December. అమరావతి టూర్స్ & ట్రావెల్స్. ✆ 95157 86419.

CAR RENTALS

మీ ప్రయాణం ఏదైనా మీ సుఖమయ సొంత కారులాంటి ప్రయాణానికి టొయోటా ఇన్నోవా (7 సంIIలు) కొరకు 24 గంటలు కాల్ చేయండి: 8019328159.

BOOK YOUR COLOUR CLASSIFIED

₹700/- (5 Lines)

BLACK & WHITE CLASSIFIED

₹600/- (5 Lines)

PH: 80087 09525
80080 12644
80087 09526

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం



ప్రజాసేవే ప్రతి ఒక్కరి అభిమతం




మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ★ పాల్గొన్న సీఐలు, ఎస్సైలు

గొడుగుపేట,న్యూస్‌టుడే: ప్రజాసేవే ప్రతి ఒక్కరి అభిమతం కావాలని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం నూజివీడు సబ్ డివిజన్‌స్థాయి నేర సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ప సంఖ్యాకులు, నిమ్నజాతుల వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అణగారిన వర్గాల తరపున ఉండి వారిలో ఆత్మస్థైరాన్ని నింపాలని సూచించారు. ప్రజలవద్దకు వెళ్లి వారి సమస్యల విషయంలో చొరవ చూపాలనీ, ప్రజలపట్ల సానుకూల దృక్పథంతో ఉంటూ స్నేహితుల్లా మెలగాలన్నారు. పోలీస్ వ్యవస్థలో గణనీయమైన మార్పులకు కొత్త ఆలోచనలతో ముందుకురావాలని, సామాజిక సేవలో కూడా పోలీసులు ముందుండాలని సూచించారు. విధి నిర్వహణలో మాత్రమే ఆత్మ సంతృప్తిని వెతుక్కోవాలనీ, తాము తీసుకునే చర్యలు బాధితులకు అనుకూలంగా ఉంటున్నాయో లేదో సరిచూసుకోవాలని చెప్పారు. పనిలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే మాత్రం సహించేదిలేదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ అత్యంత ప్రధానమైన అంశంగా పరిగణించాలనీ, ప్రమాద సమాచారం అందిన వెంటనే సత్వరం స్పందించి ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించాలని సూచించారు. నూజివీడు సబ్-డివిజన్ పరిధిలో ఇప్పటివరకు నమోదైన నేరాల గురించి సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. సబ్-డివిజన్ పరిధిలో ప్రాంతీయంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు. కేసుల విచారణలో అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు, మైలవరం, తిరువూరు, నూజివీడు, హనుమాన్ జంక్షన్ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి



మృతిచెందిన చిరంజీవి

మండవల్లి: మండవల్లి మండలం కానుకొల్లులో భార్యభర్తల మధ్య మనస్పర్థలు భర్త మరణానికి కారణమయ్యాయి. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కానుకొల్లుకు చెందిన పాలేటి చిరంజీవి (32) భార్య మేరీతో ఇటీవల మనస్పర్థలు రావడంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చిరంజీవి బుధవారం మధ్యాహ్నం మద్యం తాగి ఇంట్లోనే పడుకున్నాడు. రెండు గంటల తర్వాత చూస్తే చిరంజీవి నోటి నుంచి నురగరావడాన్ని కుటుంబసభ్యులు గమనించారు. అతన్ని ప్రశ్నించగా పురుగుల మందును తాగినట్లు తెలిపారు. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తన తమ్ముడి మరణంపై అనేక అనుమానాలు ఉన్నాయని, విచారణ చేసి నివృత్తి చేయాలని మృతుని సోదరుడు వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మణికుమార్ అనుమానాస్పద మృతి కింద కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిరంజీవి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన కుటుంబసభ్యులకు అప్పగించారు.

గోపీని కొట్టి చంపిన వారిపై చర్యలు తీసుకోవాలి



గోపి మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు, చిత్రంలో నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వనజ తదితరులు

గొడవర్రు(కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే: పాలేరు హత్య కేసులో అతని కుటుంబానికి తహసీల్దార్ ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ డిమాండ్ చేశారు. కంకిపాడు మండలం గొడవర్రులో బుధవారం మధ్యాహ్నం బొబ్బా బోసు అనేరైతు చేతిలో అతని వద్ద పనిచేసే పేరుమోగిన గోపీ(పాలేరుగా పనిచేసే) అనే యువకుడు హత్యకు గురైన విషయం విదితమే. గురువారం గ్రామానికి వచ్చిన ఆమె గోపి మృతదేహానికి నివాళులర్పించి అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనజ మాట్లాడుతూ తాగిన మైకంలో ఓ అహంభావి తానేం చేస్తున్నాడనే విచక్షణ లేకుండా తన వద్ద పనిచేసే బిడ్డలాంటి వాడైన యువకుడిని కర్కశంగా కొట్టి చంపేశాడని ఆరోపించారు. బాధిత కుటుంబంలో మృతుడి తండ్రి, అన్న ఇద్దరు దివ్యాంగులుగా ఉన్నారని, వీరిలో చేతికి అందివచ్చిన గోపీ ఇలా హత్యకు గురికావడంతో ఆ కుటుంబం రోడ్డునపడిందన్నారు. బాధితుల ఆందోళనను విరమించేందుకు తహసీల్దారు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీసులు రాజకీయ, ఇతర ప్రలోభాలకు లోనుకాకుండా నిందితుడికి కఠిన శిక్షపడేలా కేసులను పెట్టాలని అన్నారు. సీపీఐ నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, మేరుగ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన అంత్యక్రియలు : గోపీ మృతదేహానికి గురువారం గ్రామంలో ప్రశాంతంగా అంత్యక్రియలు జరిగాయి. బాధిత కుటుంబీకులు ఏదైనా ఆందోళన చేపడతారనే అనుమానంతో పోలీసులు ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. గోపి మృతదేహం గ్రామానికి తీసుకువచ్చిన కొద్దిసేపు కొంత ఆందోళనకరంగా ఉన్నా ఆ తరువాత మాత్రం తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం గ్రామపెద్దలు పలువురు ప్రజాప్రతినిధులు వారిని ఓదార్చగా అంత్యక్రియలు ప్రశాంతంగా పూర్తి చేశారు.

పోలీసుల అదుపులో నిందితుడు : గోపీని కొట్టి చంపాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న గొడవర్రుకు చెందిన బొబ్బా బోసు అనే రైతును పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

రోడ్డు విస్తరణ నుంచి ప్రార్థన మందిరాలను మినహాయించాలి

ముస్లిం యునైటెట్ ఫ్రంట్ డిమాండ్

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: మసీదులు, దర్గాలు, ఖబరస్తానులు, చర్చిలు, దేవాలయాలను రోడ్డు విస్తరణ నుంచి మినహాయించాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ డిమాండ్ చేసింది. కూల్చిన చోటనే మసీదులను పునర్నిర్మించాలని కోరారు. గురువారం గవర్నర్‌పేటలోని ఒక హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు హబీబుర్ రెహ్మాన్ మాట్లాడారు. బందరురోడ్డు విస్తరణలో భాగంగా ఈడ్పుగల్లు వద్ద పురాతన మసీదును కూల్చివేతను ఖండించారు. కూల్చివేతకు బాధ్యులైన సబ్‌కలెక్టర్, తహసీల్దారు, జాతీయరహదారుల విభాగం అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1947కు ముందున్న మసీదులు, చర్చిలు, దేవాలయాలను కూల్చకూడదని నిబంధన ఉన్నా అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. బందరు రోడ్డు విస్తరణలో భాగంగా పలు ప్రాంతాల్లో బైపాస్‌లు ఇచ్చారని కొన్ని చోట్ల 80 అడుగులు, కొన్ని చోట్ల 100, 120, 200 అడుగుల మేర విస్తరించారని పురాతనమైన మసీదులు ఉన్న ప్రాంతాల్లో కూడా ఇలా వెసులుబాటు ఇవ్వాలని కోరారు. రామవరప్పాడు వద్ద ఏడాది కిందట మసీదును కూల్చివేశారని దీనికి ప్రత్యామ్నాయంగా స్థలం ఇస్తామన్న అధికారులు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రైవస్‌కాలువ పక్కనే స్థలాన్ని కేటాయిస్తే అక్కడ మసీదు నిర్మించుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయంలో జోక్యం చేసుకుని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ ముస్లిం సంఘాల నాయకులు దావూద్, ముక్తియార్ ఆలీ, అహ్మద్ షరీఫ్, ఫిరోజ్, వాజిద్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

భార్యపై దాడి కేసులో భర్తకు మూడేళ్ల జైలు

విజయవాడ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: భార్యపై దాడి కేసులో భర్తకు మూడేళ్ల జైలు, రూ. 4 వేలు జరిమానాను విధిస్తూ మహిళా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి బబిత గురువారం తీర్పు చెప్పారు. విజయవాడలోని సింగ్‌నగర్ డాబాకొట్ల కూడలిలో నివసించే వాసుపల్లి రాజుకు కుమారిలకు పదిహేడేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త వ్యసనాలకు బానిసై భార్యను అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తుండేవాడు. ఈ క్రమంలో 2014 ఏప్రిల్ 17న భర్త రాజు భార్యపై మిషన్ కత్తెరతో దాడి చేయడంతో ఆమె గాయాలతో ఆస్పత్రిపాలైంది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నున్న పోలీసులు నిందితుడు రాజును అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో 9 మంది సాక్ష్యాన్ని ఏపీపీ గరిమెళ్ల దైవప్రసాద్ న్యాయస్థానంలో నమోదు చేయించారు. అనంతరం కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితునిపై నేరారోపణ రుజువు కావడంతో మూడేళ్ల జైలు, జరిమానాను విధించారు.

యువతిని మోసగించిన యువకునిపై కేసు

కానూరు, న్యూస్‌టుడే : ఫేస్ బుక్‌లో ప్రేమ వ్యవహారం బెడిసికొట్టడంతో మనస్థాపం చెందిన యువతి పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఘటనలో నిందితునిపై కృష్ణా జిల్లా పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. వారి కథనం ప్రకారం. . విజయవాడలో కృష్ణలంక పరిధి నెహ్రూనగర్‌కు చెందిన కార్తీక్ సీఏ చివరి సంవత్సరం చదువుతున్నాడు. అతనికి విశాఖకు చెందిన యువతితో మూడేళ్ల కిందట ఫేస్ బుక్‌లో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని అనుకున్నారు. ఇటీవల ఆమె తన తల్లిదండ్రులతో కలిసి కానూరులో అద్దె ఇంట్లో ఉంటోంది. ఇద్దరికీ మనస్పర్థలు రావడంతో వ్యవహారం బెడిసికొట్టింది. అతడు తనను శారీరకంగా అనుభవించి ఇప్పుడు పెళ్లి చేసుకోకుండా తప్పించుకు తిరుగుతున్నాడని, తనను మోసం చేశాడని బుధవారం రాత్రి ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని సీఐ దామోదర్ గురువారం తెలిపారు. నిందితుడు కార్తీక్‌పై కేసు నమోదు చేశామన్నారు. అనంతరం ఆ యువతిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు.

దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి

క్రైస్తవ సంఘాల ప్రతినిధులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ గురువారం విజయవాడలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, దళిత క్రైస్తవులు, విద్యార్థులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. బిషప్ అజరయ్య పాఠశాల వద్ద విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, సీఎస్ఐ కృష్ణా, గోదావరి డయాసిస్ బిషప్ గోవాడ దైవాశీర్వాదం, కేథలిక్ డయాసిస్ ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్ డైరెక్టర్ ఫాదర్ పోలిమెట్ల జాక్వీమ్‌లు ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ జోసఫ్ రాజారావు మాట్లాడుతూ 1950 ఆగస్టు 10న వెలువడిన రాజ్యాంగ (షెడ్యూలు కులం) ఉత్తర్వులపై అనాటి రాష్ట్రపతి సంతకం చేశారని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులో ఉన్న పేజీ 3ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హిందూ మతం కాకుండా వేరే మతాన్ని స్వీకరిస్తే ఎస్సీలుగా గుర్తించకుండా దళితులపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని ఆరోపించారు. బిషప్ దైవాశీర్వాదం మాట్లాడుతూ ఇప్పటి వరకు పాలించిన ప్రభుత్వాలు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించకుండా ఓటు బ్యాంకుగా వాడుకున్నాయని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టన్నారు. ఫాదర్ జాక్వీమ్, ఫాదర్ స్వామినాథం మాట్లాడుతూ మతం మారితే కులం మారుతుందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో గుణదలమాత పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ ఏలేటి విలియం జయరాజు, పాస్టర్లు ఐ.కరుణానిధి, మేజర్ విలయమ్స్, పి.ప్రభాకరరావు, న్యాయవాది కోట జయరాజు, క్రైస్తవ, రాష్ట్ర నాయకులు వీఎంజె బాలస్వామి, టీజెఎస్ అలంకారరావు, బాపట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు. బిషప్ అజరయ్య మైదానం నుంచి ప్రారంభమై ప్రదర్శన సివిల్‌కోర్టు మీదుగా సబ్ కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరింది. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. ఆర్డీవో ఎస్.హరీష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 79, రిటైల్ ధర - 93, చికెన్ విత్ స్కిన్ -130 చికెన్ స్కిన్‌లెస్ - 153

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 84, 91, 101, చికెన్ విత్ స్కిన్- 162, చికెన్ స్కిన్‌లెస్- 172

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.43 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

యోగ జీవన విధాన ప్రయోక్త



ఆధ్యాత్మిక తత్వవేత్త ఇ.కె. జయంతి నేడు

- నిరంతరం నిస్వార్థంగా జీవిస్తే... నిరంతరం సుఖాన్ని అనుభవిస్తాం.
- ప్రేమ అనగా మిమ్మల్ని మీరు మర్చిపోయి వేరొకరికి కావల్సింది చేసిపెట్టడం. దానివల్ల కలిగే అనుభవం శాంతి.
- ఇతరులకు ఇస్తూ ఉండు... నీకు వస్తూ ఉంటుంది.
- ఇటువంటి జగద్విదితమైన బోధనల్ని ఆధ్యాత్మిక తత్వవేత్త ఎక్కిరాల కృష్ణమాచార్య (ఇ.కె.) తన శిష్యులకు అందిస్తూ మార్గదర్శనం చేశారు. భక్తి, ఆధ్యాత్మిక, వైద్య సేవా రంగాల వైపు మళ్లించారు.

న్యూస్‌టుడే - పెడన గ్రామీణం

మాస్టర్ ఇ.కె. 1926 ఆగస్టు 11న జన్మించారు. వృత్తిరీత్యా ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా పనిచేశారు. ప్రవృత్తి రీత్యా ఆధ్యాత్మిక తత్వవేత్త. తెలుగు, ఆంగ్ల భాషల్లో అపారమైన పాండిత్యంతో 150 పైగా పుస్తకాలు రాశారు. ఆధ్యాత్మికత, వైద్యం, తదితర సేవల్ని సమన్వయం చేస్తూ నిర్వహించడానికి జగద్గురు పీఠాన్ని 1971లో ఏర్పాటు చేశారు. దీని ద్వారా పలు చోట్ల పాఠశాలలు, హోమియో వైద్యశాలలు నెలకొల్పారు. మచిలీపట్నం, కోడూరులో ఇ.కె బాలభాను విద్యాలయాలు ఏర్పాటు చేశారు. వీటిలో విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలపై బోధిస్తుంటారు. భక్తి, ఆధ్యాత్మిక భావనల్ని పెంపొందించడానికి పీఠం ప్రతినిధులు సత్సంగాలు, ప్రవచనాలు చేస్తున్నారు.

ఉచిత వైద్య సేవలు...

జిల్లాలో మచిలీపట్నం, విజయవాడ, అవనిగడ్డ, కోడూరు, కంకిపాడులో దశాబ్దాల నుంచి ఉచిత హోమియో వైద్య సేవలు అందజేస్తున్నారు. రాష్ట్రంలోని 50 హోమియో వైద్యశాలల్లో రోజూ మూడు వేల మంది రోగులకు ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులు అందజేస్తున్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో కలిపి రోజుకు సుమారు 500 మంది రోగులు వైద్య సేవల్ని ఉపయోగించుకుంటున్నారు. మచిలీపట్నం బాలభాను విద్యాలయంలో హోమియో వైద్యురాలు సమీర ప్రతిరోజు సేవలు అందిస్తున్నారు. హోమియో వైద్యుడు రమణ (హైదరాబాద్) నెలకు ఒకసారి బందరు వచ్చి రోగుల్ని చూస్తుంటారు.

భక్తి, ఆధ్యాత్మిక సేవలు.....

మచిలీపట్నం బాలభాను విద్యాలయంలో ఉచిత హోమియో, యోగ సాధన, సంస్కృతం, జ్యోతిష్యం, ఆంగ్ల భాషలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. 1980లో విద్యాలయం ఏర్పాటైనప్పటి నుంచి పీఠం ప్రతినిధులు ప్రతి ఆదివారం భగవద్గీతపై సత్సంగాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 4 తేదీ నుంచి 11 వరకు భాగవత సప్తాహం నిర్వహిస్తున్నారు.

నేటి కార్యక్రమాలు...

11న ఉదయం 6 గంటలకు సామూహిక ప్రార్థన, హోమం, సాయంత్రం 6 గంటలకు ప్రార్థన, ప్రవచన కార్యక్రమాలు పీఠం ప్రధాన ప్రతినిధి సీహెచ్‌ఎస్‌ఎన్ రాజు సారథ్యంలో నిర్వహిస్తారు. కృష్ణమాచార్య ప్రధాన శిష్యుల్లో ఒకరైన రాజు విశాఖపట్నంలో ఇ.కె.తో కలిసి ఏడేళ్లు పనిచేశారు. 1980లో ఆయనను మచిలీపట్నంలో కార్యక్రమాలు నిర్వహించటానికి పంపగా అప్పటి నుంచి ఆయన ఇక్కడ సేవలందిస్తున్నారు.



మచిలీపట్నం బాలభాను పాఠశాల ఆవరణలోని హోమియో వైద్యశాలలో ఉచిత వైద్య సేవలు

ఇ.కె స్ఫూర్తితో..



ఇతరులకు ఇస్తూ ఉండు.. నీకు వస్తూ ఉంటుందన్న మాస్టర్ ఇ.కె బోధనను పాటిస్తూ సేవా కార్యక్రమాల్ని మచిలీపట్నం బాలభాను పాఠశాలలో కొనసాగిస్తున్నాం. ఆయన 1972 నుంచి 1983 వరకు యూరప్ ఖండంలోనూ, అమెరికాలోనూ పర్యటించి అనేక ప్రవచనాలు చేసి, ఆధ్యాత్మిక చైతన్యం కలిగించారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతగా ప్రాచుర్యం లేని 1965 కాలంలోనే అనేక ప్రాంతాల్లో ఉచిత హోమియో వైద్యాలయాలు ప్రారంభించారు. ఇ.కె రాసిన అనేక పుస్తకాలకు సంకలనం చేయడం, ఆయన సహచర్యం, సత్కార్యాల్లో పాలుపంచుకునే అవకాశం లభించింది. ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ ఇతర దేశాల్లో ప్రవచనాలు చేస్తున్నాం.

– సీహెచ్‌ఎస్‌ఎన్ రాజు, జగద్గురు పీఠం ప్రతినిధి, మచిలీపట్నం

బుక్ హుండీ.. ఇదేంటి. ఆలయంలో హుండీలా మాదిరి ఉంది అనుకుంటున్నారా..! అవును. అటువంటిదే కాని.. ఇది గ్రంథాయాల్లో ఏర్పాటు చేశారు. పుస్తకాల కొరతను అధిగమించడంతో పాటు విలువైన గ్రంథాలను సేకరించాలనే తలంపుతో జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న బుక్ హుండీకి పాఠకులు, దాతల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పలువురు తమ వద్ద ఉన్న అరుదైన పుస్తకాలను సమర్పిస్తుండగా, మరికొందరు పోటీ పరీక్షలకు అవసరమైన వాటిని కొనుగోలు చేసి మరీ అందజేస్తున్నారు.

ఓ పుస్తకం వేద్దాం..

- గ్రంథాలయాల్లో ప్రయోగాత్మకంగా 'బుక్ హుండీ' అమలు
- సమకూరుతున్న విలువైన గ్రంథాలు

న్యూస్‌టుడే, తిరువూరు

జిల్లావ్యాప్తంగా గ్రంథాలయ పన్ను బకాయిలు పెద్దమొత్తంలో పేరుకుపోవటంతో నానాటికి పెరుగుతున్న పాఠకుల అవసరాల మేరకు పుస్తకాలను సమకూర్చటం అవరోధంగా మారింది. ఈ నేపథ్యంలో గ్రంథాలయాలను పటిష్ఠం చేయటంతో పాటు విలువైన పుస్తకాలను సేకరించాలనే లక్ష్యంతో గ్రంథాలయ సంస్థ రాష్ట్ర సంచాలకురాలు పి.పార్వతి 'బుక్‌హుండీ'కి శ్రీకారం చుట్టారు. ఆమె ఆదేశాల మేరకు మే 24న జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో వీటిని ప్రారంభించారు. సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి పాఠకులు, దాతలకు అవగాహన కల్పించారు. కొందరు గ్రంథాలయాధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని దాతల సహకారం కోరటంతో పాటు ఫ్లెక్సీలను సైతం ఏర్పాటు చేశారు. ఫలితంగా 'బుక్ హుండీ'లను ప్రారంభించిన కొద్దిరోజులకే చక్కటి స్పందన లభిస్తోంది. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు మొదలు వేదాలు, పురాణ గ్రంథాలు, జిల్లా చరిత్రకు సంబంధించిన పుస్తకాలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమకూర్చుతున్నారు.



విలువైన పుస్తకాలు వితరణగా అందజేస్తున్న దాతలు

'జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలో 108 శాఖా, ఐదు గ్రామీణ గ్రంథాలయాలు, 91 పుస్తక నిక్షిప్త కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటిలో 14,40,271 పుస్తకాలు అందుబాటులో ఉండగా 1,03,657 మంది సభ్యులుగా ఉన్నారు.'

జిల్లాలో 'బుక్ హుండీ' అమలు తీరు ఇలా..

గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన 'బుక్ హుండీ' ద్వారా ఇప్పటి వరకు విలువైన పుస్తకాలను సేకరించారు. విజయవాడ గ్రంథాలయం 500 పుస్తకాల సేకరణతో మొదటి స్థానంలో కొనసాగుతుండగా, చల్లపల్లి 300 పుస్తకాలతో ద్వితీయ స్థానంలో నిలిచింది. తిరువూరు, సత్యనారాయణపురం, అవనిగడ్డ, నందిగామ శాఖా గ్రంథాలయాలకు ఇప్పటి వరకు దాతలు, పాఠకులు 200 చొప్పున పుస్తకాలను వితరణగా అందజేశారు. నూజివీడులో 50 వేదాలు, పురాణాల పుస్తకాలను అందించారు. గుడివాడలో 100 పుస్తకాలు, గన్నవరం, మైలవరంలో 25 పుస్తకాల చొప్పున సమకూర్చారు. మరోవైపు గ్రంథాలయాల్లో శిక్షణ పొంది ప్రభుత్వ కొలువులు సాధించిన పలువురు పుస్తకాలు అందజేసేందుకు ముందుకు వస్తున్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధులయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాల ఎంత మేర అవసరమనే వివరాలను తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మరింత స్పందన లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

హుండీలో వేస్తే పది మంది చదువుతారు

విలువైన పుస్తకాలు ఒకరి వద్దే ఉంటే అవి వారికే పరిమితం అవుతాయి. అదే గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన 'బుక్‌హుండీ'లో వేస్తే పది మంది చదువుతారు. తెలియని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకునే వీలు కలుగుతుంది. గ్రంథాలయాలకు వచ్చే పాఠకులకు పుస్తకం విలువెంతో తెలుసు. అందుకే వారికి కన్పించేలా 'బుక్‌హుండీ' పెట్టెను ఏర్పాటుచేశాం. ఇప్పటి వరకు అడగకుండానే 200కు పైగా పుస్తకాలను సేకరించాం. కొత్తవి రాగానే అడిగి మరీ పాఠకులు చదువుతున్నారు.

– బీరం వెంకటరమణ, గ్రంథాలయాధికారి, తిరువూరు



ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించాం

గ్రంథాలయాల్లో ఏర్పాటుచేసిన 'బుక్ హుండీ'లపై ప్రజలకు తెలియజేసేందుకు విస్తృతంగా చర్యలు తీసుకుంటున్నాం. పట్టణంలో గ్రంథాలయం ఎక్కడ ఉందనే చిరునామా, అందుబాటులో ఉన్న పుస్తకాల సమాచారంతో పాటు బుక్‌హుండీతో రూపొందించిన ఫ్లెక్సీలను ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేయాలని గ్రంథాలయాధికారులకు సూచించాం. సంస్థ ఛైర్మన్‌గా ఉన్న జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు ఆదేశాల మేరకు గ్రంథాలయ పన్ను బకాయిలను వసూళ్లు చేస్తున్నాం.

– వై.కృష్ణారావు, గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి



బోధనలో దిట్ట

ఆ విద్యార్థినులు చెప్పే పాఠాలు.. మనసుకు హత్తుకుంటాయి. బోధించే విధానం.. ఉపాధ్యాయుడిని తలపిస్తోంది. విద్యార్థి దశలోనే సహచరులకు పాఠ్యాంశాలు చెప్పడం ప్రారంభించారు. తమ బోధనతో ఆరు జిల్లాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఉన్నతాధికారుల ప్రశంసలు పొంది, మనటీవీ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా బోధించే అవకాశం కైవసం చేసుకున్నారు. వారే కొండపర్వలోని విస్సన్నపేట గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థినులు.

- విద్యార్థి దశలోనే ప్రశంసలు
- మన టీవీ ద్వారా రాష్ట్రవ్యాప్త అవకాశం



విస్సన్నపేట, న్యూస్‌టుడే

విస్సన్నపేట గిరిజన సంక్షేమ శాఖకు చెందిన గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదివే నలుగురు విద్యార్థినులు.. భూక్యా పార్వతి, బాణావతు జ్యోతి, బాణావతు లక్ష్మి, లావూరి శ్రావణిలు గణితం, ఆంగ్లంపై ఆసక్తి పెంచుకున్నారు. ఈ అంశాలను తాము చదవటమే కాక, వీటిని తమ సహ విద్యార్థినులకు చెప్పడం ద్వారా మరింత పట్టు సాధిస్తామనే ఆసక్తితో బోధన ప్రారంభించారు. ఈక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయగూడెం గురుకుల పాఠశాలలో ఇటీవల ఆరు జిల్లాల స్థాయిలో విద్యార్థినులకు బోధన అంశంపై నిర్వహించిన పోటీలకు వీరిని పాఠశాల అధికారులు పంపారు. ఈ పోటీల్లో వీరు తమ బోధన కళతో ప్రథమ స్థానాలు పొందటంతో పాటు మనటీవీలో పాఠాలు చెప్పే అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. ఈనేపథ్యంలో వీరిని 'న్యూస్‌టుడే' కలిసింది. బోధనపై ఆసక్తి, ప్రోత్సాహం, లక్ష్యం.. ఇలా పలు అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఉపాధ్యాయురాలిని కావాలనుకుంటున్నా

నాన్న నాగేశ్వరరావు వ్యవసాయ కూలీ. చిన్ననాటి నుంచి ఉపాధ్యాయురాలిగా రాణించాలనే బలమైన కోరికతో బోధనపై ఆసక్తి చూపాను. మా గ్రామంలో చదివే రోజుల్లోనూ పాఠ్యాంశాలను ఔపోసన పట్టి, ఇతరులకు బోధించటం వల్ల పాఠాలు మరింత బాగా అర్థమవ్వటాన్ని గుర్తించాను. గణితంపై ఆసక్తి ఎక్కువగా ఉండటంతో లెక్కలు బాగా నేర్చుకుని, ఇతరులకు నేర్పటం ద్వారా మెలకువలను మరింత మెరుగ్గా నేర్చుకోగలిగాను.

– భూక్యా పార్వతి, ఎ.కొండూరు తండా

నాకు నేనే శిక్షణ పొందుతూ



నాగులూరులో వ్యవసాయ కూలీ పనులు చేసే సగుడు కుమార్తెను నేను. మా మామయ్య వెంకటేశ్వరరావు ఎంబీఏ పూర్తిచేసి, ముంబైలోని ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగిగా ఉన్నారు. ఆయన సులభంగా ఆంగ్లంలో మాట్లాడంపై ఆకర్షితురాలినై ఇంగ్లిషుపై ఆసక్తి పెంచుకున్నాను. ఆంగ్ల ఉచ్చారణే లక్ష్యంగా ఇంగ్లిషు పాఠ్యాంశాలు నేర్చుకుంటూ, వీటిని ఆంగ్ల మాధ్యమంలోనే తోటివారికి బోధిస్తూ, నాకు నేనే శిక్షణ పొందుతున్నాను. ఆంగ్లంపై పట్టు ద్వారా ఏప్రాంతంలో అయినా ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుందని మామయ్య చెప్పిన మాట మరింత కృషి చేసేందుకు తోడ్పడింది. – బాణావతు లక్ష్మి, నాగులూరు, రెడ్డిగూడెం మండలం

అన్నయ్యే ఆదర్శం



జగ్గయ్యపేటకు చెందిన లక్ష్మణుడు కుమార్తెను నేను. వ్యవసాయ కూలీ పనులపై ఆధారపడే కుటుంబం అయినప్పటికీ, మా అన్నయ్య శివాజి ఉన్నత విద్యనభ్యసించారు. ఆయన గణితశాస్త్రంలో ఎంత కష్టమైన సమస్యలకైనా సులభంగా సమాధానాలు చెప్పే విధానాలు నన్ను ఆకర్షించాయి. దీంతో అన్నయ్యలా నేను గణితంలో పట్టు సాధించే దిశగా కృషి చేశాను. మనం నేర్చుకోవటం ద్వారా కొంత మేర మెలకువలు అలవడినా ఇతరులకు నేర్పటం ద్వారా మరింతగా ఫలితం ఉంటుందనే విషయం గుర్తించి, ఆ దిశగా కృషి చేశాను. – బాణావతు జ్యోతి, జగ్గయ్యపేట

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో..

రేపూడి తండాకు చెందిన వ్యవసాయ కూలీ పనులు చేసే శ్రీరాములు కుమార్తెను నేను. అంతర్జాతీయ భాషగా ఉన్న ఆంగ్లంపై పట్టు సాధించటం ద్వారా విద్యాభివృద్ధిలో ఉన్నతస్థానం సాధించే అవకాశం ఉందని ఉపాధ్యాయులు చెప్పిన మాటలు నాపై ప్రభావం చూపాయి. ఆంగ్లం బోధనాంశాలను నేర్చుకోవటమే కాక, తోటివారితో ఇంగ్లిషులో మాట్లాడేందుకు ప్రయత్నించటం ద్వారా మరింత ఫలితం ఉంటుందని భావించాను. ఈ దిశగా ఆంగ్ల పాఠ్యాంశాలను సహచర విద్యార్థులకు బోధించి, వారికి వచ్చే సందేహాలను ఆంగ్లంలోనే అడిగించుకోవటం, నేనూ ఇంగ్లిషులోనే చెప్పటం చేశాను. ఈ దిశగా ఉపాధ్యాయులు ఝాన్సీ, వాణి నన్ను మరింత ప్రోత్సహించారు.

– లావూరి శ్రావణి, రేపూడి తండా, ఎ.కొండూరు మండలం



ఆదాయం.. ఆరోగ్యం..

ప్రభుత్వం నీరు-చెట్టు కార్యక్రమానికి మరింత వన్నెతెస్తోంది. ఇప్పటి వరకు వనం-మనంలో నీడ నిచ్చే మొక్కలు నాటేందుకు ప్రాధాన్యం ఇచ్చిన సర్కారు ఇకపై ప్రజలకు లబ్ధి చేకూర్చే పండ్ల మొక్కలు పంపిణీకి శ్రీకారం చుట్టింది. కడియం నుంచి తీసుకొచ్చి సరఫరా చేస్తుండడంతో ప్రజలు తమ ఆవాసాల్లో నాటి సంరక్షించేందుకు ఆసక్తిగా తీసుకుంటున్నారు. వీటి ద్వారా లబ్ధిదారులకు ఆదాయం.. ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సరఫరా చేస్తోంది.

జాబ్ కార్డుదారులకు కడియం పండ్ల మొక్కలు

ఆగస్టు మొదటి వారం నుంచి ప్రారంభమైన పంపిణీ

న్యూస్‌టుడే, గంపలగూడెం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డులు కలిగిన కుటుంబాల ఇళ్లలో ఫలాలు అందించే పలు జాతుల మొక్కలు నాటేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వనం-మనం, నీరు-చెట్టు కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సర్కారు ఎంపిక చేసిన కుటుంబాలకు ఆదాయ వనరు ఉండేలా పండ్ల మొక్కలను పంపిణీ చేయనుంది. ఆగస్టు మొదటి వారం నుంచి తూర్పు గోదావరి జిల్లా కడియం నర్సరీల నుంచి పండ్ల మొక్కలను మండలాలకు సరఫరా చేస్తున్నారు. జిల్లాకు ఈ ఏడాది 1,13,815 పండ్ల మొక్కలను కేటాయించారు. ఈ మొక్కలు కొనుగోలు చేసి మండలాలకు రవాణా చేసేందుకు ఉపాధి హామీ పథకం నుంచి ప్రభుత్వం రూ.30 లక్షల వరకు వ్యయం చేయనుంది.



ఉమ్మడిదేవరపల్లిలో కొబ్బరి మొక్కల పంపిణీ

43,374 మంది జాబ్‌కార్డుల కుటుంబాలకు..

జిల్లాలో ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డులు కలిగిన కుటుంబాలు ఆరు లక్షల వరకు ఉండగా 43,374 మంది జాబ్‌కార్డులు కలిగిన కుటుంబాలకు పండ్ల మొక్కలు పంపిణీ చేస్తారు. ఒక్కో కుటుంబానికి రకానికి ఒకటి చొప్పున మూడు మొక్కలు అందజేస్తారు. ఉపాధి హామీ పథకంలో ఇచ్చిన మొక్కలను తమ నివాసాల్లో గుంతలు తీసి నాటేందుకు ఒక్కో మొక్కకు రూ.33 చొప్పున అందిస్తారు. తదుపరి సంరక్షణ బాధ్యతను లబ్ధిదారులు చూసుకోవాలి. మొక్కల నాణ్యతకు కడియం పెట్టింది పేరు కావడంతో వీటిని నాటడంలో నిర్లక్ష్యం చేయొద్దని అధికారులు సూచిస్తున్నారు.

జిల్లాకు సరఫరా చేసిన పండ్ల మొక్కలివే

నిమ్మ	18,242
కొబ్బరి	25,042
కరివేపాకు	1805
జామ	18,095
పనస	870
మామిడి	32,991
సపోట	12,537
సీతాఫలం	4293

ఫలసాయం ఇలా లభిస్తుంది



జామ: నాలుగేళ్ల వయసు నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది. ఏటా జులై, ఆగస్టు, డిసెంబరు, జనవరి దిగుబడి లభిస్తుంది. ఏటా ఒక చెట్టుకు రూ.2వేలు వరకు ఆదాయం లభిస్తుంది.



మామిడి: నాలుగేళ్ల నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది. ఏటా మార్చి నుంచి మే నెల వరకు దిగుబడి లభిస్తుంది. ఏటా ఒక చెట్టుకు రూ.2వేలు వరకు ఆదాయం లభిస్తుంది.

నిమ్మ: 42 నెలల వయసు నుంచి దిగుబడి మొదలవుతుంది. ఏటా ఫిబ్రవరి మార్చి, ఏప్రిల్‌లో దిగుబడి లభిస్తుంది. ఏటా ఒక చెట్టు నుంచి రూ.వెయ్యి వరకు ఆదాయం లభిస్తుంది.



కొబ్బరి: గెలలు జాగ్రత్తగా కాపాడుకుంటే సంవత్సరమంతా కాయ దిగుబడి ఉంటుంది. ఏటా రూ.800 నుంచి రూ.1000 వరకు ఆదాయం లభిస్తుంది.





సపోట: 42 నెలల వయసు నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది. ఏటా ఏప్రిల్, జూన్ నెలల్లో లభిస్తుంది. ఏటా ఒక చెట్టు నుంచి రూ.2వేలు వరకు ఆదాయం లభిస్తుంది.



సీతాఫలం: డిసెంబరు నుంచి మార్చి వరకు:

కరివేపాకు: ఏడాది పొడవునా లభిస్తుంది.

మామిడి విటమిన్ ఎ, సి ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. రొమ్ము, ప్రొస్టేట్ క్యాన్సర్ తీవ్రతను తగ్గిస్తుంది. గుండెకు మంచిది. రక్తపోటును నియంత్రిస్తుంది. శరీరంలో చెడు కొవ్వును, మలబద్ధకం తగ్గిస్తుంది. కంటి చూపును మెరుగుపరుస్తుంది. గర్భిణులకు ఉపయుక్తంగా ఉంటుంది.

జామ విటమిన్ సి, బి3, బి6 ఉంటాయి. యాంటి ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మెదడుకు రక్త సరఫరాకు తోడ్పడుతుంది. దగ్గు, జలుబు, శరీర బరువు తగ్గిస్తుంది. రొమ్ము, గర్భిణి క్యాన్సర్, దంతాలు, జీర్ణకోశ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

కరివేపాకు డయేరియాను నియంత్రిస్తుంది. పొట్ట, పేగులకు వ్యాధులు రాకుండా రక్షణగా ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా చూస్తుంది.

కొబ్బరినీరు కొబ్బరినీరు: శరీరంలో శక్తిని పెంచుతుంది. గొంతు, మూత్ర, ఊపరితిత్తుల వ్యాధులు రాకుండా కాపాడుతుంది. చర్మవ్యాధులు (సోరియాసిస్) నియంత్రణకు ఉపయుక్తంగా ఉంటుంది. జుట్టు పెరుగుదలకు, ఎముకలు, దంతాల వృద్ధికి ఉపయోగం.

నిమ్మ విటమిన్ సి లభిస్తుంది. చిగుళ్ల నుంచి రక్తం కారడాన్ని తగ్గిస్తుంది, మూత్రపిండాలు, గాల్‌బ్లాడర్‌లో రాళ్ల కరగడానికి, నులిపురుగులను నియంత్రిస్తుంది.

నాటిన మొక్కల్ని పర్యవేక్షిస్తాం



ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో 10 శాతం మంది జాబ్‌కార్డుదారులకు తొలిగా పండ్ల మొక్కలను కడియం నుంచి సరఫరా చేశారు. మొక్కలు నాటేందుకు ఆవాసాల్లో స్థల సౌలభ్యం ఉన్న జాబ్ కార్డుదారులను ఎంపికచేసి వారికి పంపిణీ చేశాం. మొక్క నాటడానికి గుంత తీసేందుకు ఒక్కో మొక్కకు రూ.33 అందిస్తాం. మొక్క నాటాక వాటి సంరక్షణ బాధ్యత లబ్ధిదారులదే. అధికారుల పర్యవేక్షణ ఉంటుంది. గంపలగూడెం మండలంలో 700 కుటుంబాలకు 2,031 మొక్కలు ఇచ్చాం. – వి.వెంకటేశ్వరరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో, గంపలగూడెం

పండ్ల మొక్కలు ఆరోగ్యదాయకం



ప్రతి ఇంటా పండ్ల మొక్కలుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పండ్లలో ఉండే పలురకాల విటమిన్లు, పోషకాలు రోగనిరోధక శక్తిని వృద్ధి చేసేందుకు ఉపయుక్తంగా ఉంటాయి. ప్రభుత్వం ఉచితంగా అందించే పండ్ల మొక్కలను పరిశీలిస్తే ఆరోగ్యానికి దోహదపడే వాటిని ఎంచుకోంది.

– డాక్టర్ వై.పల్లవి, ఊటుకూరు పీహెచ్‌సీ వైద్యురాలు

ప్రతిభ

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరీజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేధారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీఖ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరీజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

ప్రతిభ

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
   a) Maharashtra b) Gujarat
   c) Rajasthan d) Karnataka
2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
   a) Gujarat b) Haryana
   c) Madhya Pradesh d) Punjab
3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
   a) Union Bank of India
   b) Central Bank of India
   c) United Bank of India d) IDBI Bank
4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
   a) Canada b) USA
   c) Australia d) Russia
5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
   a) Mumbai b) Allahabad
   c) New Delhi d) Kolkata
6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
   a) Silk Lyptonn b) Silk Fibroin
   c) Silk Ranyon d) Silk Tinyton
7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
   a) Diphtheria b) Tuberculosis
   c) Diarrhoea d) Tetanus
8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



   a) Gaitri Issar Kumar
   b) Ajit Vinayak Gupte
   c) Reenat Sandhu
   d) Ranjan Deepak
9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
   a) 56 b) 78 c) 104 d) 146
10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
   a) Sumedha Puri b) Anandita Razdan
   c) Koel Agrahari d) Neeru Chadha
11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
   a) South Africa b) Chile
   c) Namibia d) Egypt
12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
   a) $ 70 million b) $110 million
   c) $150 million d) $230 million
13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



   a) Radha Menon b) Aprajita Sehgal
   c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
   a) Indian Space Research Organisation (ISRO)
   b) Japan Aerospace Exploration Agency (JAXA)
   c) National Aeronautics and Space Administration (NASA)
   d) Russian Federal Space Agency (RFSA)

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
   a) 34th b) 46th c) 57th d) 75th
15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
   a) Japan b) USA
   c) Indonesia d) India
16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



   a) Uganda
   b) Canada
   c) Australia d) Israel
17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
   a) Rs.20,000 b) Rs.50,000
   c) Rs.1,00,000 d) Rs.2,50,000
18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
   a) 2020 b) 2025 c) 2030 d) 2050
19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
   a) Belarus b) Switzerland
   c) Russia d) USA
20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
   a) Kochi b) Palakkad
   c) Udupi d) Mangalore
21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
   a) GAGAN b) NavIC
   c) Galileo d) None of the above
22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
   a) Japan b) Germany
   c) USA d) China
23. Recently P.N.Bhagwati passed away. He was the:
   a) Former Chief Election Commissioner of India
   b) Former Chief Justice of India
   c) Former Indian cricket test team captain
   d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
   a) Tamil Nadu b) West Bengal
   c) Uttar Pradesh d) Madhya Pradesh
25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
   a) Mathura, Uttar Pradesh
   b) Chitradurga, Karnataka
   c) Tiruchirapalli, Tamil Nadu
   d) Kurnool, Andhra Pradesh
26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
   a) 50 b) 149 c) 100 d) 500
27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
   a) Kolkata Metro b) Hyderabad Metro
   c) Kochi Metro d) Delhi Metro
28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
   a) Tapi b) Krishna
   c) Narmada d) Godavari
29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
   a) Karnataka b) Assam
   c) Gujarat d) Rajasthan
30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
   a) Liquid oxygen (LOX)
   b) Refined kerosene (Isrosene)
   c) Solid lithium (SLM)
   d) Both (a) and (b)
31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
   a) Prarthana Thombare and Kotomi Takahata
   b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
   c) Prarthana Thombare and Yu-Yun Li
   d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
   a) Tamil Nadu b) West Bengal
   c) Goa d) Karnataka
33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
   a) Israel and Egypt b) Israel and Syria
   c) Israel and Libya d) Israel and Jordon
34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
   a) Mysore Palace b) Taj Mahal Palace
   c) Nizam Palace
   d) Raja Maharanjith Singh Palace
35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
   a) USA b) South Africa
   c) Switzerland d) Norway
36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
   a) 80 b) 10 c) 50 d) 40
37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
   a) 30 b) 25 c) 20 d) 15
38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
   a) FDI reforms
   b) Ease of doing business
   c) Scaling up physical infrastructure and competitive federalism
   d) All of the above
39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
   a) India b) England
   c) Pakistan d) South Africa
40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
   a) Sai Praneeth b) Son Wan Ho
   c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

కల్తీ గుట్టురట్టు


ఖర్జూర తయారీలో కలుపుతున్న రంగును చూపిస్తున్న ఆహార తనిఖీ అధికారి

మొన్న సున్నండలు.. నిన్న అప్పడాలు.. నేడు డ్రైఫ్రూట్స్... ఇవీ వరుసగా రాజధాని ప్రాంతంలో బయట పడుతున్న కల్తీ పదార్థాల వివరాలు. లక్షల మంది నివసించే నగరం.. ఇక్కడకు నిత్యం వేల సంఖ్యలో జనం వచ్చి వెళ్తుంటారు. రాజధాని అయ్యాక వందల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని ఇక్కడే నివసిస్తున్నారు. ఇక్కడంతా భద్రమే అనుకునే వారికి నిత్యం బయట పడుతున్న కల్తీ ఉత్పత్తులు ఆందోళన కలిగిస్తున్నాయి.

- కుళ్లిపోయిన డ్రైఫ్రూట్స్, కల్తీ నెయ్యి స్వాధీనం
- ఆహార తనిఖీ, విజిలెన్స్ అధికారుల దాడులు

కదిలిన అధికార యంత్రాంగం...

ఏది కొనాలో, ఏది తినాలో తెలియని పరిస్థితి. తిన్నా ఆరోగ్యంగా ఉంటామా లేదా అనే అయోమయ స్థితిలో ప్రజలు భయపడుతున్నారు. కొందరు అక్రమార్జన కోసం చిన్నపిల్లలు తినే పాప్‌కార్న్ నుంచి ఇళ్లలో వాడే నెయ్యి, పప్పులు, అప్పడాలు ఇలా చెప్పుకొంటూ పోతే కల్తీకి కానిది అనర్హం అన్నట్లు తయారైంది పరిస్థితి. ఈ నేపథ్యంలో 8వ తేదీ 'ఈనాడు' పత్రికలో వచ్చిన 'కనిపించదా.. కల్తీ' శీర్షికన వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఇందులో భాగంగా ఆహార తనిఖీ అధికారులు, విజిలెన్స్ అధికారులు గురువారం నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులు చేశారు. ఉదయం 8 నుంచి రాత్రి 9గంటల వరకు సాగిన దాడుల్లో నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఆహార తనిఖీ అధికారులు, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా దాడి చేశారు. కల్తీ చేస్తున్న వైనాన్ని చూసి వారు విస్మయానికి గురయ్యారు. పరీక్షల నిమిత్తం నమూనాలు తీసుకోవడంతో పాటు పెద్ద సంఖ్యలో ఆహార పదార్థాలను సీజ్ చేశారు. వీటిలో కొన్ని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నవి, మరికొన్ని అనుమతులు తీసుకున్నా నాసిరకం పదార్థాలను వినియోగిస్తున్నవి. పరీక్షల తర్వాత వచ్చే నివేదికల ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.


నెయ్యి శాంపిల్స్ తీసుకుంటున్న అధికారి

కుళ్లిపోయిన డ్రైఫ్రూట్స్..

నాణ్యత లేని, పురుగులు పట్టిన డ్రైఫ్రూట్స్‌ని రంగులు కలిపి తిరిగి విక్రయించేందుకు తయారు చేస్తున్న గాంధీనగర్‌లోని భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజస్‌లో అధికారులు తనిఖీలు చేశారు. ఈ సమయంలో పెద్దఎత్తున కుళ్లిపోయిన ఖర్జూరాలు, అంజీర, జీడిపప్పు, గసగసాలు, అనాజీపువ్వు తదితర వాటికి చెందిన ఏడు నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించారు. ఇక్కడ సుమారు రూ.24లక్షల విలువైన సరకు సీజ్ చేశారు.



చిన్నపిల్లలు తినే పాప్‌కార్న్..

చిన్నపిల్లలు తినే పాప్‌కార్న్ ప్యాకెట్లలో నాసిరకమైన లెమెన్ కట్ మిక్చర్ కలుపుతున్న విషయాన్ని కబేలా ప్రాంతంలో గుర్తించారు. దీనికి సంబంధించిన యజమాని అనుమతి ఉన్నప్పటికీ నాసిరకమైన పదార్థాలు వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు నమూనాలు తీసుకుని పరీక్షలకు పంపించారు.

బాదం పాలు కూడా కల్తీనే...

గొల్లపూడిలోని రాజ్ ప్రోడక్ట్స్ అనే సంస్థ విక్రయానికి అనుమతి తీసుకొని ఉత్పత్తులను తయారు చేస్తుండటం గమనార్హం. ఇక్కడ నాణ్యత లేని బాదం పాలు, బాదం కీర్, క్రష్ పౌడర్‌లను గుర్తించారు. ఇక్కడ సుమారు రూ.25వేల సరకును స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో సంయుక్త ఆహార నియంత్రణ అధికారి ఎన్.పూర్ణచంద్రరావు, ఆహార తనిఖీ అధికారులు సుందరరామిరెడ్డి, వెంకటేశ్వరరావు, విజిలెన్స్ డీఎస్పీ విజయ్‌పాల్, సీఐలు అపర్ణ, నబీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ నెయ్యి స్వాధీనం..

మాచవరంలోని పీటీఆర్ ఫుడ్ ప్రొడక్ట్స్ పేరుతో అనుమతులు లేకుండా నెయ్యి తయారు చేస్తున్న గొల్లపల్లి త్రినాధరావు అనే వ్యక్తి ఇంటిపై అధికారులు దాడి చేశారు. ఈ సమయంలో కల్తీ చేసిన నెయ్యిని పట్టుకున్నారు. ప్రముఖ కంపెనీలకు చెందిన నెయ్యి, సన్‌ఫ్లవర్ నూనె ప్యాకెట్లను కొనుగోలు చేసి ఒకదానిలో ఒకటి కలుపుతూ కల్తీ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సమయంలో ఆయన దగ్గర నుంచి రూ.50వేలు విలువ చేసే 66 కిలోల నూనె, 6 కేజీల నెయ్యిను స్వాధీనం చేసుకున్నారు.

ఓఎన్జీసీ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: ఓఎన్జీసీ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కృష్ణా గోదావరి బేసిన్, జీఎం హెడ్ ఫార్వర్డ్‌బేస్ విజయకుమారన్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని ఓఎన్జీసీ బేస్‌కాంప్లెక్స్‌లో సంస్థ గ్రూప్ జనరల్, బేసిన్ మేనేజర్ వి.శ్యామ్‌మోహన్ నేతృత్వంలో సామాజికాభివృద్ధి కార్యక్రమం నిర్వహించినట్లు సంస్థ పౌరసంబంధ విభాగం వారు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయకుమారన్ మాట్లాడుతూ సంస్థ నిర్వహణపరమైన సవాళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎదుర్కొంటున్నామన్నారు. అనంతరం తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని సుమారు 40 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ఆర్వోప్లాంట్ల స్థాపనకు రూ.70 లక్షల విలువైన చెక్కులను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ డిజీఎమ్ బి.రత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సత్తా చాటిన కృష్ణా, కడప జిల్లాల ఎడ్లు

వేముల, న్యూస్‌టుడే: మండలంలోని మీదిపెంట్ల పంచాయతీ పరిధిలోని భూమయ్యగారిపల్లెలో గురువారం నిర్వహించిన బండలాగుడు పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ఈ పోటీల్లో కృష్ణాజిల్లా గన్నవరానికి చెందిన రాజచౌదరి, కడప జిల్లా రాజుపాలెం మండలం వెలవలికి చెందిన కసనూరు హుస్సేన్‌లకు చెందిన ఎడ్లు 20 నిమిషాల వ్యవధిలో మూడువేల అడుగుల దూరం లాగి, సమానంగా నిలిచాయి. దీంతో మొదటి, ద్వితీయ బహుమతులను ఈ ఎడ్ల జతల యజమానులు సమానంగా అందుకున్నారు. సాయిబాబా ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను పులివెందుల వైకాపా సమన్వయకర్త వైఎస్ భాస్కరరెడ్డి ప్రారంభించారు. అలాగే కొత్తకోట గురునాథంకు చెందిన వృషభాలు 2760 అడుగుల దూరం లాగి మూడోస్థానంలో నిలిచాయి. కృష్ణా జిల్లాకు చెందిన అనంతనేని మధు వృషభాలు 2524 అడుగుల దూరం లాగి నాలుగు, ఇదే జిల్లాకు చెందిన నవనీత్ కృష్ణ ఎడ్లు 2509 అడుగుల దూరం లాగి ఐదోస్థానాలను కైవసం చేసుకున్నాయి. విజేతలుగా నిలిచిన వృషభాల యజమానులకు వరుసగా రూ.లక్ష, 80 వేలు, రూ.60 వేలు, ఇతర నగదు బహుమతులను అందించారు. ఈ పోటీలను తిలకించడానికి అనంతపురం జిల్లా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకరరెడ్డి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి తదితరులు వచ్చారు.

రైలు తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలు

బోనకల్లు, న్యూస్‌టుడే: రైలు ఎక్కి వెళ్లేందుకు టిక్కెట్టు కొనుక్కొని ప్లాట్‌ఫాంపై కూర్చొని ఉన్న వ్యక్తికి రైలు తగిలి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం బోనకల్లు రైలు నిలయంలో జరిగింది. కృష్ణా జిల్లా వత్సవాయికి చెందిన చల్లా నరసింహారావు(26) భార్య.. భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్లింది. ఆమెను తీసుకొచ్చేందుకు నలుగురు పెద్దమనుషుల్ని తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లోని జీ కొండూరు వెళ్లేందుకు బోనకల్లు రైల్వే స్టేషన్‌కు వచ్చారు. టిక్కెట్టు కొనుక్కొని ప్లాట్‌ఫాంపై కింద కూర్చొని కాళ్లు ట్రాక్ వైపు చాపుకొన్నాడు. రైలు వచ్చే సమయంలో లేద్దామనుకున్నాడు. రైలు రావటంతో లేవబోయే లోపు రైలు తగిలి ప్లాట్‌ఫాంకు రైలుకు మధ్యలో పడటంతో రెండు కాళ్లు తెగిపోయాయి. 108లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

పచ్చిరొట్ట సాగుతో పచ్చని పంటలు

రైతులు తాము సాగు చేస్తున్న పైర్లలో విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగంతో భూములు సారం కోల్పోతున్నాయి. పంట దిగుబడులు తగ్గి రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. ఈ తరుణంలో భూసారం పెంచాలంటే రైతులు సేంద్రియ ఎరువుల సాగుపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టింది. రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు, వానపాముల ఎరువు తయారీ యూనిట్లు తదితరాలు రైతులకు అందుబాటులో ఉంచింది.


కట్టె జనుము పైరు

★ తక్కువ ఖర్చుతో పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకుని పచ్చని పైర్లు పెంచవచ్చు. ఖరీఫ్ సాగుకు ముందుగా పచ్చిరొట్ట పైర్ల సాగు చేపట్టి, ఆ తరువాత ముఖ్య పంటలు సాగు చేస్తే.. నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవడంతో పాటు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి రైతుకు పెట్టుబడి ఖర్చులు ఆదా అవుతాయి. భూసారం పెరిగి తద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండి, ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ పచ్చిరొట్ట సాగుపై రైతుల్లో అవగాహన కల్పించే చర్యలు చేపట్టింది. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ 12 కిలోలు, కట్టె జనుము 16 కిలోలు ఒక ఎకరాకు వేయాలని వ్యవసాయాధికార్లు సూచిస్తున్నారు. అందులో భాగంగా వ్యవసాయశాఖ పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై రైతులకు అందించింది.

★ వెదజల్లే విధానంలో పచ్చిరొట్ట పైర్లు సాగు చేపట్టేందుకు అవకాశం లేదు. కేవలం దమ్ము చేసి నాట్లు వేసే పొలంలో మాత్రమే పచ్చిరొట్ట సాగు చేపట్టాలి. తొలకరి వర్షాల ప్రారంభంలో పొలాన్ని దున్ని పచ్చిరొట్ట విత్తనాలు చల్లాలి. ఊడ్పులకు ముందుగా ఏపుగా పెరిగిన పచ్చిరొట్ట మొక్కలను దమ్ముచేసి, వారం పాటు బాగా కుళ్లనిచ్చి ఆ తరువాత నాట్లు వేసుకుంటే పైర్లు ఆరోగ్యవంతంగా పెరుగుతాయి. పచ్చిరొట్ట సాగుచేసిన పొలాల్లో చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పైర్లు ఆరోగ్యవంతగా పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ సూచిస్తోంది.

'75 శాతం రాయితీపై జీలుగ, కట్టెజనుము విత్తనాలను రైతులకు అందించాం. చాలా మంది రైతులు ఆసక్తి కనబరిచి పచ్చిరొట్ట సాగు చేపట్టారు. పచ్చిరొట్ట పైర్లను పూత దశలో కలియదున్నితే భూసారం పెరుగుతుంది. పైర్లకు అవసరమైన సూక్ష్మపోషకాల లభ్యత పెరిగి, నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవచ్చు. సాధారణం కంటే పచ్చిరొట్ట సాగుచేసిన పైర్లలో పంట దిగుబడులు అధికంగా ఉంటాయ'ని వ్యవసాయాధికారి వి.శ్రీనివాసరావు చెప్పారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

చెరకులో లద్దె పురుగుల నివారణ

చెరకు సాగులో లద్దె పురుగు వల్ల పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ పురుగు నివారణకు ముందుగానే చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని పశ్చిమగోదావరి జిల్లా టి.నరసాపురం మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు తెలిపారు.


లద్దె పురుగులు ఆశించడంతో ఎండుతున్న చెరకు పంట

చెరకు సాగులో తేమ వల్ల లద్దెపురుగు ఆశిస్తుంది. తేమ తక్కువైన సమయంలో మొక్క మొదలుకు వెళ్లి అక్కడ చెరకు వేర్లను తిని బతుకుతుంది. అక్కడే గుడ్లు పెట్టి సంతతిని పెంచటం వల్ల మొత్తం చెరకు పొలం ఎండిపోతుంది. ఈ పురుగు నివారణకు.. ముందుగా దుక్కిలో ఫోరేట్ గుళికలు 8 కిలోలు వేసి నీరు పెట్టాలి లేదా నాటిన నెలరోజుల్లోపు సాళ్ల మధ్య గుళికలు వేసి నీరు పెట్టడం వల్ల లద్దె పురుగు ఆశించదు. పైరు పెరిగాక లద్దె పురుగు బెడద ఉంటే చేలో బాగా నీరు నిల్వ ఉండేలా చేసి అందులో ఎకరాకు మూడు లీటర్ల ఇంజిన్‌లో వాడిన ఆయిల్(మడ్డి ఆయిల్)ను ఎకరాకు మూడు లీటర్లు చల్లటం వల్ల పురుగు చనిపోతుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం (ప.గో.జిల్లా)



గంపలగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న చిన్నారులు



పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఎక్కడుంది లోపం!



మొత్తం ఐసీడీసీఎస్ ప్రాజెక్టులు	21
అంగన్‌వాడీ కేంద్రాలు	3812
గర్భిణులు	29,532
బాలింతలు	27,109
చిన్నారులు (6 నెలల నుంచి 3 సంవత్సరాలలోపు)	1,13,866
3 -6 సంవత్సరాల వారు	1,23,503

* తక్కువ బరువుతో చిన్నారులు
* గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత
* సర్వేలో వెలుగుచూసిన వాస్తవాలు

బాల్యం ఆరోగ్యవంతంగా ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం రూపుదిద్దుకుంటుంది. లేకుంటే పలు సమస్యలు ఉత్పన్నమవుతాయి. ప్రభుత్వం చిన్నారులను ఆరోగ్య వంతులుగా తయారుచేసే క్రమంలో ఎన్నో పథకాలను రూపొందించింది. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే లాభాలను స్త్రీ శిశు సంక్షేమాభివృద్ధి శాఖ ద్వారా వివరిస్తూనే ఉంది. అయినప్పటికీ ఇంకా పలువురు చిన్నారులు తక్కువ బరువుతో జన్మించడం, గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత, పౌష్టికాహారంలోపం వంటి ఇబ్బందులు తలెత్తడం వల్ల ఆరోగ్యకర సమాజం స్థాపన అనేది కలగానే మిగులుతోంది.

న్యూస్‌టుడే-పోర్టురోడ్డు(మచిలీపట్నం)

మాతా శిశువులు, గర్భిణులు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటున్నారా.. బాలింతల్లో రక్తహీనత సమస్యను అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలేమిటి? తదితరాలను వివరించి వారిని ఆరోగ్యంగా ఉంచే బాధ్యతను స్త్రీ శిశు సంక్షేమాభివృద్ధి శాఖకు ప్రభుత్వం అప్పగించింది. ఈమేరకు సంబంధితశాఖ అధికారులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలు, తీసుకోకపోవడం వల్ల ఎదురయ్యే సమస్యలను గర్భిణులు.. బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా వివరిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పాలు, గుడ్లు తదితర వాటిని ఆహారంగా అందిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా ఐసీడీఎస్ ప్రతినిధుల ద్వారా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి మహిళలకు అవగాహన కల్పిస్తోంది. అయినప్పటికీ దాని తాలూకు ప్రయోజనాలు మాత్రం ఆశించిన మేరకు లభించడం లేదు. చిన్నారులు తక్కువ బరువుతో జన్మించడమే కాకుండా, వయస్సుకు తగ్గ బరువు కూడా ఉండటం లేదు. గర్భిణుల్లో కూడా పౌష్టికాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్నారు. బాలింతలకు కూడా దాదాపు ఇదే పరిస్థితి తలెత్తుతుండంతో దాని తాలూకు ప్రభావం పుట్టిన బిడ్డల మీద పడుతోంది. రక్తహీనత, పౌష్టికాహార లోపం తదితర కారణాల వల్ల అప్పుడే పుట్టిన చిన్నారులకు కనీసం పుట్టినవెంటనే ముర్రుపాలు కూడా అందించలేని పరిస్థితులు ఉన్నాయి. దీంతో అనేక మంది శిశువులకు పోతపాలే దిక్కవుతున్నాయి. దీంతో చిన్నారులు తల్లిపాలలోని మాధుర్యాన్ని కోల్పోవడంతో పాటు తక్కువ బరువుతో జన్మిస్తున్నారు. వారి ఎదుగుదల కూడా అంతంతమాత్రంగానే ఉంటుంది.

అధిగమించని సమస్య

పిల్లల బరువును కొలచి వారి ఆరోగ్య పరిస్థితులను నిర్ధారించేందుకు ఇటీవల గ్రోత్ మానిటరింగ్ కమిటీ సర్వే నిర్వహించింది. దీంట్లో 2,40,259 మంది పిల్లల బరువు తూయగా 2.23,412 మంది ఆరోగ్యకరమైన బరువున్న పిల్లలని నిర్ధారించారు. 16,462 మంది తక్కువ బరువు, 385 పిల్లలు అతితక్కువ బరువున్నట్లు గుర్తించారు. చిన్నారుల్లో తక్కువ బరువు సమస్యను ఇంకా పూర్తిస్థాయిలో అధిగమించలేకపోయామనే విషయం గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి.

పౌష్టికాహార లోపమే ప్రధాన కారణం..

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది అందరూ ఎరిగిన వాస్తవం. ఆర్థికంగా బలవంతులైనప్పటికీ ఆరోగ్యం లేకపోతే ఏమీ సాధించలేరనేది వాస్తవం. మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల చక్కని ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. లేకుంటే రక్తహీనత వంటి సమస్యలు ఎదురవుతాయి. జిల్లాలో రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులు, కిశోరబాలికలు, గర్భిణులు, బాలింతలు ఎందరో ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వీరికి బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నప్పటికీ చాలా మంది పోషకాహారలేమితో బాధపడుతున్నారు. తల్లిదండ్రులు తమ బాధ్యతను తీర్చుకునే క్రమంలో బాలికలకు వివాహ వయస్సు రాకుండానే వివాహాలు చేస్తున్నారు. దీంతో సదరు బాలికల శారీరక ఎదుగుదల అంతంతమాత్రంగానే ఉంటోంది. మరికొన్ని ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా బాల్యవివాహాలు కూడా జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కాలంలో జిల్లాలో రమారమి 300 బాల్యవివాహాలను ఐసీడీఎస్ అధికారులు అడ్డుకున్నారు. అయినప్పటికీ ఇంకా కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో చాపకింద నీరులా బాల్యవివాహాల సంస్కృతి కొనసాగుతూనే ఉంది.



పోషక పదార్థాలు

చైతన్యం అవసరం..

పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలనే విషయంలో మహిళలు కూడా చైతన్యవంతులు కాకపోవడం విచారకరం. జిల్లాలో ఎంతోమంది విద్యావంతులైన మహిళలు ఉన్నప్పటికీ వారిలో పోషక విలువలున్న ఆహారాన్ని ప్రతిరోజు తింటున్న వారి సంఖ్యను వేళ్లమీదనే లెక్కించవచ్చు. గ్రామీణ ప్రాంతాల మహిళల సంగతి సరేసరి. వారి ఆర్థికపరిస్థితులను బట్టి, సదుపాయాలను బట్టి పోషకాహారం వారికి అందని ద్రాక్షగానే మిగులుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే తయారుచేసిన పోషకారాన్ని గర్భిణులకు, తదితరులకు అందిస్తున్నప్పటికీ చాలా మంది దీన్ని వినియోగించుకోకపోవడం గమనార్హం. దీంతో ప్రభుత్వ లక్ష్యం కూడా నీరుగారిపోయే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఐసీడీస్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయా వారు సద్వినియోగం చేసుకుంటున్నారా అని చూడాల్సిన బాధ్యత ఉంది. లేకుంటే దాని ప్రభావం అభంశుభం తెలియని చిన్నారులపై పడుతుందనడంలో సందేహం లేదు.

క్షేత్రస్థాయిలో తొలగని ఇబ్బందులు

పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను గురించి మహిళలకు వివరించడంలో పూర్తిస్థాయిలో ఐసీడీఎస్ బాధ్యులు సఫలం కాలేదన్నది సర్వేలే చెబుతున్నాయి. పౌష్టికారాన్ని తీసుకోవడం వల్ల కలిగే జాగ్రత్తలు, చిన్నారులకు చేకూరే ప్రయోజనాలు తదితరాల గురించి విశదీకరించడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు స్ఫూర్తివంతమైన పాత్రను పోషించలేకపోతున్నారు. ఉన్నత స్థాయి అధికారుల పరిశీలన పూర్తిగా కొరవడడంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తొలగడం లేదు. ఏటా తల్లిపాల వారోత్సవాలు అంటూ వారం రోజులపాటు హడావిడి చేస్తున్న అధికారులు వాటిని పక్కాగా నిర్వహించడంలో విఫలమవుతున్నారు. రాను రాను ఇది మొక్కుబడి తంతుగా మారుతుంది తప్ప పక్కా ప్రణాళికతో జరగడంలేదనే విమర్శలు వస్తున్నాయి. పైగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న ఆహారం కూడా పక్కదారి పడుతుందనే ఆరోపణలున్నాయి. గర్భిణులు,బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారం వారికే అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉండగా కొన్ని చోట్ల అది సక్రమంగా జరగడం లేదు. కేంద్రాల పర్యవేక్షణను సైతం అధికారులు విస్మరించడంతో ఆశించిన ఫలితాలు రావడం లేదు.

అవగాహన కల్పిస్తున్నాం

- కృష్ణకుమారి, మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ



పౌష్టికాహారం తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేయడంలో అంగన్‌వాడీ కార్యకర్తలంతా సక్రమంగానే అవగాహన కల్పిస్తున్నారు. తల్లికి పాలు పడకపోవడం అనేది కేవలం అపోహ మాత్రమే. ఇటీవల కాలంలో ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో పాలు పట్టించడం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయేమోనని భయపడి కొందరు విలువైన ముర్రుపాలను కూడా పట్టించడం లేదు. ప్రతి ఏడాది వలె ఈ సారి కూడా తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించాం. మొక్కుబడి తంతుగా నిర్వహించలేదు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ప్రతి ఒక్కరం సమష్టి కృషితో పనిచేస్తున్నాం. కిశోర బాలికల్లో రక్తహీనత సమస్యను అధిగమించేందుకు విలువైన సలహాలను అందిస్తున్నాం. బాల్యవివాహాలను కూడా అడ్డుకుంటున్నాం. శాఖా పరంగా అన్ని సేవలను పక్కాగా అందిస్తున్నాం.



శనైశ్చరస్వామి వార్ల ఉత్సవమూర్తులు

వైభవంగా శనైశ్చరస్వామి తెప్పోత్సవం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం దత్త దేవాలయమైన శనైశ్చరస్వామి వార్ల దీక్షా మహోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం జ్యేష్టాదేవి సమేత శనైశ్చరస్వామి వార్ల ఉత్సవమూర్తులకు కృష్ణా నదిలో తెప్పోత్సవం నిర్వహించారు. సీతమ్మవారి పాదాల సెంటరు నుంచి ఉత్సవమూర్తులను పల్లకీలో ఉంచి భక్తులు ఊరేగింపుగా కృష్ణా నదీ తీరానికి తీసుకువచ్చారు. దుర్గగుడి ఈవో సూర్యకుమారి ఉత్సవమూర్తులకు పూజాదికాలు నిర్వహించి తెప్పోత్సవాన్ని ప్రారంభించారు. శనైశ్చరాలయాన్ని దుర్గగుడిలో విలీనం చేసిన తరువాత ప్రతిష్ఠాత్మకంగా స్వామివార్ల కల్యాణం, రథోత్సవం చివరి రోజున జలవిహారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శనైశ్చరస్వామి వార్ల దీక్ష తీసుకునే భక్తులు కూడా గత ఏడాదికంటే పెరిగి నట్లు అధికారులు తెలిపారు. దుర్గాఘాట్ నుంచి మూడు ప్రదక్షిణలు చేసిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాల మధ్య శనైౢరస్వామి ఆలయానికి చేర్చడంతో దీక్షా మహోత్సవాలు ముగిశాయి. దుర్గాఘాట్ వద్ద భక్తులు ఉత్సవ మూర్తుల జలవిహారాన్ని ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో ఏఈవో అచ్యుతరామయ్య, సూపరింటెండెంట్ సుబ్బారావు, ఆలయ ప్రధానార్చకులు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

12 నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభం

శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 12 నుంచి 14 వరకు తయాహ్నిక దీక్షాపూర్వక పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దుర్గగుడి ఈవో సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 12న తెల్లవారు జామున 3 గంటలకు ఆలయశుద్ధి, ప్రధాన, ఉపాలయాల్లో ఉత్సవమూర్తులకు స్నపనాభిషేకం, ములవిరాట్టుకు అలంకారం అనంతరం ఉదయం 8 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారని తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, కలశస్థాపన, మండపారాధన, అగ్నిప్రతిష్టాపన, మండప దేవత హవనాలు నిర్వహిస్తారు. 13న ఉదయం 5 గంటలకు ప్రధాన, ఉపాలయాల్లోని ఉత్సవమూర్తులకు, మూలవిరాట్టుకు పవిత్రాల ధారణ చేస్తారు. ఈనెల 14న ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు మండప హోమాలు, మండప పూజలు, ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాసన నిర్వహిస్తామని పేర్కొన్నారు.

14న జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా అథ్లెటిక్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14న ఆంధ్రా లయోలా కళాశాల క్రీడా మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ జట్టును ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి నంబూరు నాగేశ్వరరావు తెలిపారు. అండర్-14, 16, 18, 20 కేటగిరీల్లో బాలబాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించి, ప్రతిభగల అథ్లెట్లను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19 నుంచి మూడు రోజుల పాటు కడప జిల్లా ప్రొద్దుటూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారన్నారు. ఆసక్తిగల అథ్లెట్లు వయసు ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో శాయ్ అథ్లెటిక్ కోచ్ డీఎన్‌వీ వినాయక ప్రసాద్‌కు రిపోర్టు చేయాలని సూచించారు.

హాయ్! బుజ్జీ!!

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.



- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.

మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?

తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- **తోట తిరుపతిరావు,** విశాఖపట్నం

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?

బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- **మంగళపల్లి కొమురయ్య,** తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- **ఎం. నాగభూషణం,** మహబూబ్‌నగర్

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

ఐదు తేడాలు కనుక్కోండి





జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ___ ___ ప్రాణం తోకకు వచ్చింది.
2. ___ ___ ___ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ___ ___ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ___ ___ ___ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ___ ___ బంధం ఎంతో గొప్పది
6. ___ ___ ___ ___ లో వైకుంఠం చూపించినట్లు
7. ___ ___ ___ కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- **ఆర్. టీనా శ్రీభవిష్య,** విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- **బి. రాజేశ్వర్,** పాన్కల్

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ___ త
2. Lid ___ త
3. Donor ___ త
4. Swim ___ త
5. Grandfather ___ త
6. Crab ___ త
7. Pair ___ త

ప్రపంచ పోలీసు, ఫైర్ గేమ్స్‌లో..

తులసీ చైతన్యకు పతకాల పంట

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అమెరికాలో ఈ నెల 9 నుంచి జరుగుతున్న ప్రపంచ పోలీసు, ఫైర్ గేమ్స్-2017లో విజయవాడకు చెందిన ఎం. తులసీచైతన్య స్విమ్మింగ్‌లో మూడు రజత, ఒక కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. ఓపెన్ వాటర్ (సముద్రంలో ఈత) 3.2 కి.మీ కేటగిరీలో రజత పతకాన్ని సొంతం చేసుకోగా 400 మీటర్ల ఫ్రీ స్టైల్, 450 మీటర్ల రిలేలో రజత పతకాలు కైవసం చేసుకున్నాడు. అదే విధంగా 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో కాంస్య పతకం గెలుచుకున్నాడు.




సాధించిన పతకాలతో తులసీ చైతన్య

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు

ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	10:55	బుధవారం మినహా
విశాఖపట్నం	15:35	బుధవారం మాత్రమే
తిరుపతి	7:55	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	15:50	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	20:00	ప్రతి రోజు
దిల్లీ	9:05	ప్రతి రోజు
దిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7.30 నుంచి 8.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు రుత్వికులు దర్బారు సేవ నిర్వహిస్తారు. వారం రోజుల వ్యవధిలో దేవస్థానం పరిధిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల వివరాలను భక్తులకు అర్చకులు తెలియజేస్తారు.

★ మల్లికార్జున మహామండపంలోని ఆరో అంతస్తులో మూడో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఉదయం 6 నుంచి 8.30గంటల వరకు వరలక్ష్మీపూజ నిర్వహిస్తారు. దీనికి టిక్కెట్టు రుసుము రూ.15 వందలు నిర్ణయించారు. తెల్లరేషను కార్డు కలిగి ముందుగా తమ పేరును రిజిస్ట్రేషను చేయించుకున్నవారికి ఉచితంగా ఈ పూజకు అనుమతిస్తారు. ★ దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 4 నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈపూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు శాంతికల్యాణం నిర్వహిస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు లక్షకుంకుమార్చన, అష్టోత్తరం, సహస్రనామార్చన పూజలు చేస్తారు.

మహిళలను వివక్షకు గురిచేస్తే శిక్షలు

గొడుగుపేట, న్యూస్‌టుడే: మహిళలను వివక్షకు గురిచేస్తే చట్టపరంగా శిక్షలు అనుభవించాల్సి వస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పీఆర్ రాజీవ్ అన్నారు. పట్టణంలోని పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం, రక్షణకోసం అనేక చట్టాలు ఉన్నాయని అన్నారు. ఆ చట్టాల గురించి అవగాహన కల్పించేందుకే సుప్రీంకోర్టు ఆదేశాలతో అన్ని ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. న్యాయవాది చీలి ముసలయ్య మాట్లాడుతూ వినియోగదారుల చట్ట ప్రకారం ఏదైనా వస్తువు కొనుగోలు చేసి నష్టపోతే పరిహారం పొందే అవకాశం ఉందని అన్నారు. కొనే ప్రతివస్తువుకు బిల్లు తీసుకోవాలన్నారు. సంస్థ డైరెక్టర్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు తదితరులు ప్రసంగించారు. అంబటి రాజేంద్ర, అభ్యర్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పీఆర్ రాజీవ్



రైలుపేట సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎస్.రజని

పథకాల అమల్లో జాప్యం జరిగితే చర్యలు

మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల అమల్లో జాప్యం జరిగితే న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావచ్చని పదవ అదనపు జిల్లా జడ్జి డా. ఎస్. రజని అన్నారు. పట్టణంలోని రైలుపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని స్థానికులకు వివిధ చట్టాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ పోటీతత్వంతో ముందుకు సాగాలని సూచించారు. మహిళలకు ఉచిత న్యాయసహాయం అందిస్తున్నందున వినియోగించుకోవాలని కోరారు. న్యాయవాదులసంఘ అధ్యక్షుడు కోగంటి సాయిమోహనరావు, న్యాయవాది చీలి ముసలయ్యలు ప్రామిసరీనోట్లచట్టం, బాల్యవి వాహాలచట్టం గురించి వివరించారు. సామాజిక కార్యకర్త కరెడ్ల సుశీల, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ద.మ.రైల్వే విజయవాడ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి అయిదు రోజుల పాటు రైల్వే మినీ స్టేడియంలో 12వ డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తామని వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు తెలిపారు. స్వాతంత్య్ర దినోత్స వేడుకల్లో భాగంగా ప్రతి ఏటా ఈ పోటీలు జరుపుతున్నామన్నారు. ఈ టోర్నీలో ద.మ.రైల్వే బెజవాడ డివిజన్‌లోని 14 విభాగాలకు చెందిన జట్లు తలపడతాయని వెల్లడించారు. టోర్నీని ఏడీఆర్ఎం కె.వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు.

26, 27 తేదీల్లో జిల్లా స్థాయి కళల పోటీలు

భాస్కరపురం, న్యూస్‌టుడే: మచిలీపట్నం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం వార్షికోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి రంగస్థల కళల పోటీలు ఈ నెల 26, 27 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ నెల 17 వతేదీలోగా ప్రదర్శన వివరాలు పంపాలని కోరారు. ఏకపాత్రాభినయం, జానపద, సాంఘిక, పౌరాణికాలలో దేన్నికైనా అనుమతిస్తారని తెలిపారు. ఎంపిక అయిన వారికి ఫోన్ చేసి వివరాలు తెలుపుతారని అన్నారు. ప్రదర్శన వివరాలను ప్రధాన కార్యదర్శి శ్రవణం లక్ష్మీపతి, మూట్నూరి కృష్ణారావు మార్కెట్, మచిలీపట్నం. ఫోన్: 95504 02260.కు పంపవలసిందిగా ఓ ప్రకటన ద్వారా కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా.5:00 రా.11:00)
- ★ ఆయుష్ (ఉ.6:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ.8:30, మ.1:00, సా.6:00, రా.8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ.9:00, 11.00, మ.3:30, రా.7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ.10:30, మ.1:30, 3:00, రా.9:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హోమియో - (మ.2:00, రా.7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, సా.4:00, రా.9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహాంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

SVBC — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

మా — ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO — ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

రాష్ట్రంలోని.. ఎనిమిది ఆదర్శ పాఠశాలలకు

ప్రయోగశాలల మంజూరు

ఒక్కొక్క దానికి రూ.25 లక్షల విలువైన పరికరాలు



పెదకొమిర ఆదర్శ పాఠశాల

గంపలగూడెం, న్యూస్‌టుడే

రాష్ట్రంలోని ఎనిమిది ఆదర్శ పాఠశాలలకు 'అటల్ టింకరింగ్ ల్యాబొరేటరీస్' మంజూరయ్యాయి. దీనిద్వారా ఒక్కో ప్రయోగశాలకు రూ.25 లక్షల విలువైన ప్రయోగ పరికరాలు సమకూరుస్తారు. కేంద్ర మానవ వనరుల శాఖ నుంచి ప్రయోగశాలలకు అవసరమైన నిధులు కేటాయించారు. ఈమేరకు గురువారం ఆయా పాఠశాలలకు ఆన్‌లైన్‌లో ఉత్తర్వులు అందాయి. ప్రయోగశాలల ద్వారా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్ శిక్షణ విద్యార్థులకు లభిస్తుంది. ఫలితంగా సదరు విద్యార్థులు విదేశీ విద్యకు వెళ్లేటపుడు ఉపయుక్తంగా ఉంటుంది. ఆదర్శ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు, ఇంటర్ అభ్యసించే విద్యార్థులు ప్రయోగశాలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంది. ప్రయోగశాల ఏర్పాటుకు ప్రత్యేకంగా గదులు కేటాయిస్తున్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 166 ఆదర్శ పాఠశాలలు ఉండగా కేంద్ర ప్రభుత్వం తొలిగా ఎనిమిది ఆదర్శ పాఠశాలలకు మాత్రమే వీటిని మంజూరు చేసింది. కడప జిల్లాలోని వల్లూరు, ఇరవెల్లి, కృష్ణా జిల్లాలోని పెదకొమిర, అనంతపురం జిల్లాలోని రామగిరి, ధర్మవరం, కర్నూలు జిల్లాలోని కడివెల్లా, శ్రీకాకుళం జిల్లాలోని సిగడం, నెల్లూరు జిల్లాలోని కలిగిరిలో ఉన్న ఆదర్శ పాఠశాలలకు రూ.25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసే ప్రయోగశాలలు మంజూరయ్యాయి. కృష్ణా జిల్లా చల్లపల్లిలోని ఏపీ సాంఘిక సంక్షేమశాఖ బాలికల పాఠశాలకు ఈ ప్రయోగశాల మంజూరైంది. అటల్ టింకరింగ్ ల్యాబొరేటరీస్ మంజూరుకు ఇటీవల విద్యాశాఖ ఉన్నతాధికారులు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. గంపలగూడెం మండలం పెదకొమిరలోని ఆదర్శ పాఠశాలలో నూతనంగా మంజూరైన ప్రయోగశాల ఏర్పాటుకు ప్రత్యేక గదిని కేటాయిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.రత్నమేరీప్రతిష్ఠ గురువారం తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు అర్హత



జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకుంటున్న అభిరామి

తిరువూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయిలో జరిగిన చదరంగం పోటీల్లో స్థానిక శ్రీనిధి ఉన్నత పాఠశాల విద్యార్థిని మాడభూషి అభిరామి తన ప్రతిభను చాటింది. బొబ్బిలిలో జరిగిన అండర్-15, వైజాగ్‌లో జరిగిన అండర్-19 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన అభిరామి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. అండర్-15 విభాగంలో ఆగస్టు 1 నుంచి 9వ వరకు అహ్మదాబాద్‌లో, అండర్-19 విభాగంలో పాట్నాలో సెప్టెంబర్ 3 నుంచి 11 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ముత్యాల కిశోర్‌బాబు, ప్రిన్సిపల్ ఎం.వెంకటనారాయణ పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు.

విపత్తు నివారణలో భాగస్వాములవ్వాలి



మాట్లాడుతున్న నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : విపత్తు నివారణలో కార్పొరేటు, ఇండస్ట్రీ, ప్రైవేటు సంస్థలు భాగస్వాములవ్వాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ అన్నారు. గురువారం ఎంజీరోడ్డులోని ఓ హోటల్లో విపత్తు నివారణలో కార్పొరేట్, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంపై ఆయా సంస్థల ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొంత మేర ఎదుర్కొంటున్నామని తెలిపారు. చెన్నై, ముంబయి నగరాల్లో సంభవించిన వరదలు, జరిగిన నష్టతీవ్రతపై వివరించారు. అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.నరసింహమూర్తి మాట్లాడుతూ నగరంలో జరిగే విపత్తులు, ఎన్‌డీపీ ప్రాజెక్టు అమలు తీరు తెన్నులను తెలిపారు. యూఎన్‌డీపీ సంస్థ ప్రతినిధులు జి.పద్మనాభన్, నాగేంద్ర బియానీలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. విపత్తులు తరచూ సంభవించే దేశంలోని ఏడు ముఖ్యమైన నగరాల్లో విజయవాడ, విశాఖపట్టణం ఉన్నాయని వెల్లడించారు. నగరంలో తుపానులు, వరదలు, అధిక వర్షపాతం, విపరీతమైన ఉష్ణోగ్రతలు, వివిధ రుగ్మతలు వాటిల్లుతున్నాయని, మున్ముందు వీటి ప్రభావం ప్రజలపై పడే అవకాశం ఉందని తెలియజేశారు. వీటి నివారణకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం అవసరమని ప్రపంచ విపత్తు నిర్వహణ సంస్థ యుఎన్ఐఎస్‌డీఆర్ తెలియజేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, యూసీడీపీ ప్రతినిధులు, హెచ్‌పీసీఎల్, ఏపీఐఐసీ, నాబార్డ్, ఎన్‌డీఆర్ఎఫ్, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్యుల పరిశీలనలో బాలుడు

గన్నవరం, న్యూస్‌టుడే : భవనంలోని మూడో అంతస్తు పైనుంచి జారిపడిన బాలుడు చికిత్స పొందుతున్నాడు. కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన ఎన్.నిఖిల్ చంద్ (4) గన్నవరంలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో నర్సరీ చదువుతున్నాడు. బుధవారం భవనం మూడో అంతస్తు పైనుంచి జారిపడిన విషయం తెలిసిందే. చెట్టు మొదలుపై పడటంతో శరీర అంతర్భాగాల్లో రక్త సరఫరా నిలిచిపోయిందనే అనుమానంతో చిన్నఆవుటపల్లిలోని పిన్నమనేని వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి విజయవాడలోని మరో ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చిన్నారికి రక్త సరఫరా బాగున్నప్పటికీ రెండురోజుల పాటు తమ పరిశీనలలో ఉంచాలని వైద్యులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

దుర్గగుడి బస్సు కొనుగోలుకు రూ.15.58 లక్షలు విరాళం



చెక్కును ఈవో సూర్యకుమారికి అందజేస్తున్న కరూర్ వైశ్యా బ్యాంకు ఛైర్మన్ కె.వెంకటేశ్వరరావు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం బస్సు కొనుగోలు నిమిత్తం విజయవాడ కరూర్ వైశ్యా బ్యాంకు ప్రతినిధులు రూ.15,58,858 విరాళాన్ని గురువారం అందజేశారు. ఆ బ్యాంక్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, డీసీఎం రామకృష్ణ, చీఫ్ మేనేజర్ సుబ్బారావు, సీనియర్ మేనేజర్ గణేష్ దేవస్థానం ఈవో సూర్యకుమారిని కలిసి చెక్కును అందజేశారు. బ్యాంకు ప్రతినిధులకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వీరికి అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా దేవస్థానం అధికారులు వీరికి అమ్మవారి చిత్రపటంతో పాటు ప్రసాదాలను అందజేశారు.

'ఉమ్మడి సర్వీస్ రూల్స్ ప్రకారం పదోన్నతులు కల్పించండి'



ముఖ్య కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేస్తున్న తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల రెడ్డమ్మ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ) న్యూస్‌టుడే : ఉమ్మడి సర్వీస్ రూల్స్ ప్రకారం అన్ని కేటగిరీల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కొనకళ్ళ రెడ్డమ్మ అన్నారు. గురువారం విజయవాడలో పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్‌ను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీపీఆర్‌కే నాయుడు, రాష్ట్ర కార్యదర్శి బొర్రా ప్రదీప్, జిల్లా కార్యదర్శి తలశిల శ్రీనివాసరావుతో కలిసి వివిధ సమస్యలు, డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రెడమ్మ మాట్లాడుతూ జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసే గణిత ఉపాధ్యాయులకు 36 పీరియడ్‌లు కేటాయించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాత టైమ్ టేబుల్ ప్రకారం అన్ని పాఠ్యాంశాలకు ఒకే విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఒకే యూనిట్‌గా తీసుకోవాలన్నారు. పీఈటీ, పండిట్‌లకు 30 శాతం అప్‌గ్రేడేషన్, రూ.398 స్పెషల్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్, డీఎస్సీ 2008 హామీపత్ర ఉపాధ్యాయులకు పీఆర్సీ వ్యత్యాసాలను నోషనల్ ఇంక్రిమెంట్ నుంచి సవరించడంతో పాటు పలు సమస్యలను తెలపగా, పరిష్కారానికి ఆదిత్యనాథ్ సానుకూలంగా స్పందించారని రెడ్డమ్మ తెలిపారు.